వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 27, ఆగష్టు 2024 | 16 పేజీలు



# రోడ్డు ప్రమాదాల నివారణకు కలెక్టర్ చర్యలు



గవర్నర్ పర్యటన సందర్భంగా పోలీసుల బందోబస్తుకు చర్యలు

విధుల్లో 800 మంది పోలీసులు

ములుగు, ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదాలను తగ్గించే దిశగా చేపట్టవలసిన చర్యలపై ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్ వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్స్‌లో ప్రమాదాలు తగ్గించే దిగా చేపట్టాల్సిన చర్యలపై కీలక సూచనలు సంబంధిత అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ తరపున ఏఎస్పీ ఏటూరునాగారం శిం ఉపాధ్యాయ, ములుగు డీఎస్పీ ఎన్. రవీందర్‌లు పాల్గొన్నారు.

16లో..

# అక్రమార్కుల గుండెల్లో హైడ్రా హాల్‌చల్

హైడ్రా చుట్టూరా తెలంగాణ రాజకీయం

ఎవ్వరినీ వదలం అంటున్న సీఎం రేవంత్‌రెడ్డి

ప్రతిపక్షాలనే టార్గెట్ చేస్తున్నారని బీఆర్ఎస్, బీజేపీల పార్టీల ఆరోపణలు

అన్ని జిల్లాలు హైడ్రాలాంటి సంస్థ రావాలని కోరుకుంటున్న వైనం

16 లో..







హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త: హైడ్రా అంటేనే హడలెత్తిస్తుంది. హైదరాబాద్ రాజదానిలో హైడ్రా హల్‌చల్ చేస్తుండగా ఇది కాస్త తెలంగాణ రాష్ట్రంలో రాజకీయమంతా హైడ్రా అనే సంస్థ చుట్టే తెలంగాణ రాజకీయం తిరుగుతుంది. కాకతీయుల పరిపాలనలో నిర్మించిన గొలుసుకట్టు చెరువులే కాకుండా వరద ముంపుకు గురికాకుండా త్రాగునీరు కోసం నిజాం రాజులు నిర్మించిన చెరువులు, కుంటలు, వందలాదికి పైగా కనుమరుగైన విషయం విధీతమే రాష్ట్ర రాజదాని హైదరాబాదే కాకుండా తెలంగాణ అన్ని జిల్లాల్లో చెరువులు, కుంటలు కనుమరుగవుతున్న నేపథ్యంలో హైడ్రాలాంటి సంస్థను ఏర్పాటు చేయడం పార్టీలకతీతంగా అక్రమ నిర్మాణాలను ఆపడానికి, చెరువులను కాపడటానికి హైడ్రా ...

# కలెక్టర్ సారు మా ప్రాణాలకు దిక్కెవరంటున్న గిరిజనం



2 లో..

మన్యంలో మంచం పట్టిన వైద్య ఆరోగ్య శాఖ..?

మరణమే శరణ్యమా.. అంటూ రోధిస్తున్న గిరిజనుల గోడు కలెక్టరుకి పట్టేనా...?

కాసులు పోయినా ప్రాణాలు దక్కడం లేదంటున్న మన్యం వాసులు..

ములుగు క్రైమ్, ప్రభాతవార్త : గూడెపోల్లకి జ్వరాలు వస్తే నడుములలోతూ నీళ్లను దాటి గుట్టలు ఎక్కి సరికి గుట్టల కింద గూడేలలో విష జ్వరాలతో మగ్గుతున్న గిరిజనులు గోస పట్టదా అని ఆదివాసీలు ఆవేదన చెందుతున్నారు. ఉత్తమ అవార్డు పొందిన ప్రభుత్వ వైద్యులు సేవలు గిరిజనులకు అందేమాట ఉత్తిమాటేనా అంటున్నారు. వైరల్ ఫివర్స్ బారిన పడి చనిపోతున్న జనం సంఖ్య పెరగడంతో ఏజెన్సీ గ్రామాల్లోని ప్రజలు ఏ క్షణాన ఏం జరుగుతుందో తెలియక కంటికి నిద్ర కరువై కాలరాత్రులతో సహవాసం చేస్తున్నారు. జిల్లాలో ఏ పల్లె చూసినా విషజ్వరాల బారిన పడ్డవాళ్లే కనిపిస్తున్నారు. వాజేడు, వెంకటాపురం, ఏటూరునాగారం, కన్నాయిగూడెం, మంగపేట, తాడువాయి మండలాల్లో డెంగ్యూ, మలేరియా పాజిటివ్ కేసులతో జనాలను బెంబేలెత్తిస్తున్నాయి.

# నేడు లక్నవరం సరస్సుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ రాక

గోవిందరావుపేట, ప్రభాతవార్త : మంగళవారం నాడు విచ్చేయుచున్న లక్నవరం సరస్సును తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సందర్శించ నున్నారు. మండలంలోని లక్నవరం సరస్సును తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క సందర్శించి....



16లో..

# బల్దియాలో ప్రమోషన్ల పేరుతో వసూళ్ల ఆరోపణలు

వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త : ఇటీవల గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థలో ఉద్యోగుల బదిలీలు జరిగాయి. బదిలీల్లో భాగంగా ప్రమోషన్లు ఇప్పిస్తానని స్థాన చలనం కాకుండా చూస్తానని ఉద్యోగుల వద్ద పెద్ద మొత్తంలో డబ్బులు వసూళ్లు చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.





16లో..

ప్రచార మాధ్యమాలలో చక్కర్లు కొడుతున్న బదిలీల బాగోతం

# కలెక్టర్ సారు మా ప్రాణాలకు దిక్కేవరంటున్న గిరిజనం



ఆలం రూపారాణి
(జ్వరం మృతురాలు)



పాయం వెంకటేష్
(జ్వరం మృతుడు)



ఆలం కన్నయ్య

మొదటి పేజీ తరువాయి

రోజు రోజుకు పెరుగుతున్న విష జ్వారాలతో మారుమూల గూడేలు మొత్తం బిక్కు బిక్కు మంటున్నా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినిట్లు ఉన్నారు. ఈ విష జ్వారాల భారిన పడి ఇప్పటికే వాజేడు, వెంకటాపురం ప్రాంతాల్లో పదుల సంఖ్యలో ప్రాణాలు వదిలారు. ఏజెన్సీ లో ముసురుకున్న జ్వారాలతో ప్రైవేటు ఆసుపత్రులు, లేబరేటరీలకు కాసుల వర్షం కురుస్తోంది. అమాయకుల అనారోగ్య పరిస్థితిని అసరాగా చేసుకొని టెస్టుల పేరుతో అందిన కాడికి దండుకుంటున్నారు. జ్వర బాధితుల పాలిట ప్రయివేట్ ఆసుపత్రులు, రక్తపరీక్ష కేంద్రాలు ఏజెన్సీ ప్రాంతంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. వీటిని కట్టడి చేయాల్సి న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవమరిస్తుందని ఎద్దేవా చేస్తున్నారు. ములుగు జిల్లా కేంద్రం మొదలుకొని మేజర్ గ్రామపంచాయతీల వరకు అనుమతి లేని రక్త పరీక్ష కేంద్రాలు ఎన్నో ఉన్నా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికార యంత్రాంగం చూసీ చూడనట్లు వ్యవహరిస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అసలు ములుగు జిల్లాలో ప్రైవేటు ఆసుపత్రులు, ప్రైవేటు లైబరేటరీలు ఎన్ని ఉన్నాయో..? వాటికి అనుమతులు ఉన్నాయెూ..?లేవో..? కూడా విచారించే పరిస్థితులపై అధికార యంత్రాంగం దృష్టి సారించలేదనే పెద్ద అపవాదు మూటగట్టుకుంది. అనారోగ్యం అంటూ అధికంగా వసూలు చేస్తున్న ఫీజుల మోత భారీగానే ఉంది. విష జ్వరాలు లేవంటూ ప్రకటనలు చేసే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ యంత్రాంగం గడచిన మూడు నెలలుగా సీజనల్ వ్యాధులతో మృతి చెందిన బాధితుల కుటుంబాల కన్నీటి బాధను ఒక్కసారి మానవతా దృక్పథంతో గుర్తిస్తే వారి మరణాలకి కారణలేంటో ఇట్టే అర్థమవుతుంది.

### మరణమే... శరణ్యమా.. అంటూ రోధిస్తున్న గిరిజనుల గోడు కలెక్టరుకి పట్టేనా..?

విష జ్వరాల భారిన పడి వెంకటాపురం, వాజేడు మండలాల్లో పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడి భార్య బొగ్గుల కాంచన గంగ (50) జగన్నాధపురం గ్రామం, అల్లినారాయణ (50), పానెం సూర్యనారాయణ (55) పాయబాటల గ్రామం కర్ని. నాగేశ్వరరావు (40) అనే ఆర్ఎంపి గత 15 సంవత్స రాలుగా రామచంద్రాపురం పరిసర ప్రాంతాల్లో వైద్యం చేస్తూ అందరికి మన్ననలు పొందిన వ్యక్తి తీవ్ర డెంగ్యూ జ్వరంతో ఖమ్మం ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రాణాలు వదిలాడు. రాచపల్లి గ్రామానికి చెందిన వాసం జగదీష్ (25) డెంగ్యూతో మరణించినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. లక్ష్మీనగరం గ్రామానికి చెందిన శ్యామల లక్ష్మయ్య (60) మూడు రోజులు జ్వరం వచ్చి చనిపోయినట్టు గ్రామస్తులు తెలిపారు. వాజేడు మండలం అయ్యావారిపేట గ్రామానికి చెందిన గుగ్గిళ్ల ప్రసాద్ (35) జ్వరంతో మరణించాడు. ఆలం రూపారాణి (23), పాయం వెంకటేష్ (27) బర్లగూడెం, లక్ష్మీపురం లోడిగా పగిడయ్య (60) జ్వరంతో, దూలపురం గ్రామంలో ఉంటున్న 15 రోజుల బాలింతరాలు ఐన మోడెం లక్ష్మికి జ్వరం రావడంతో ఆమె చనిపోయినట్టు తెలుస్తోంది.

గడిచిన మూడు నెలల కాలంగా వాజేడు వెంకటాపురం మండలాలలో అనారోగ్యంతో కూడిన మరణాల జాబితాలో ఈ కొన్ని మచ్చుకు మాత్రమే.. గూడేలల్లో విష జ్వరాల భయంతో వణుకుతున్న ప్రజలకు మెరుగైన ఆరోగ్య భరోసా కల్పించాల్సిన వైద్య ఆరోగ్యశాఖ ఇంకా స్ట్రక్చర్ మీదే ఉంది. విష జ్వరాలతో మరణించిన బాధిత కుటుంబాల చెంతకు కలెక్టర్ వెళ్ళి విచారిస్తే విష జ్వరాలకు సంబంధించి మరింత స్పష్టమైన సమాచారం అధికారులకు చేరుతుంది. ఈ క్రమంలో కలెక్టర్ సారు మా ప్రాణాలకు దిక్కెవరంటున్న గిరిజనానికి జిల్లా బాస్ ఆరోగ్యం భరోసా కల్పిస్తారో లేదో వేచి చూడాల్సిందే...

### అనారోగ్య మరణాలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అనే కారణం చిట్టెం ఆదినారాయణ, రైతు సంఘం (సిపిఎం), ములుగు జిల్లా అధ్యక్షులు..



గ్రామీణ వైద్యం పైన ప్రభుత్వం చిన్న చూపు చూస్తోంది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖా మారు మూల ఏజెన్సీ గ్రామాల్లో పెరుగుతున్న విష జ్వరాలపైన దృష్టి పెట్టాలి. ఏజెన్సీ లో ఆరోగ్య అత్యవసర ప రి స్థి తి ని ప్రకటించాలి. ఇప్పటివరకు జిల్లాలో జరిగిన మరణాలకు వైద్య ఆరోగ్యశాఖనే కారణం ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలి. వారికి ప్రభుత్వం అండగా ఉండాలి. ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్య శాఖా మేలుకొని ప్రజల ప్రాణాలను కాపాడాలి. ఏజెన్సీ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయడంలో ప్రభుత్వ అధికార యంత్రాంగం విఫలమైంది. ప్రస్తుత వానా కాల సమయంలో దోమల ద్వారా వ్యాప్తి చెంది విష జ్వరాలపై పల్లె ప్రాంతాల్లో ఉన్న గిరిజనులకు అవగాహన కల్పించడంలో అధికారులు కృషి చేయడం లేదు. దోమతెరలు వాడకం అసలే లేదు. వర్షాలు పడ్డప్పుడు నీరు నిలువ ఉండి ప్రజలు రోగాల బారిన పడుతున్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మాత్రం పూర్తిస్థాయిలో ప్రజల్లోకి వెళ్లలేకపోతున్నారు. వైరల్ ఫివర్ టెస్టులలో కూడా ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని వేళలా అందుబాటులో ఉండడం లేదు.

# వైభవంగా నంబూరు వారి రిసెప్షన్ వేడుకలు





**వైరా లయన్స్‌క్లబ్ సభ్యులు శ్రీలక్ష్మీవెంకటేశ్వర ట్రేడింగ్ కంపెనీ అధినేత**

**వైరా, ఆగస్ట్26,ప్రభాతవార్త:** నంబూరి రామారావు, శ్రీదేవి దంపతుల కుమారుడు భరత్ సాయి వివామం భవ్యశ్రీతో శుక్రవారం వివాహం జంగారెడ్డిగూడెలో ఘనంగా జరిగింది. అనంతరం ఆదివారం శబరి గార్డెన్ నందు రిసెప్షన్ వేడుకలు నిర్వహించారు.రిసెప్షన్ వేడుకల్లో నవం దంపతులను అతిధులంతా పాల్గొని పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇరు కుటుంబాలకు చెందిన తడికమల్ళ వారి నంబూరు వారి కుటుంబ సభ్యులు వధూవరులను ఆశీర్వదించారు. ఆనందోత్స వాల మధ్య కేక్ కటింగ్ చేశారు. నూతన వధూవరులను పలువురు పాల్గొని శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో వనమా విశ్వేశ్వరరావు మణికుమారి దంపతులు పెరుమాళ్ళ కృష్ణమూర్తి, పద్మావతి దంపతులు వనమా చిన్న నిర్మల దంపతులు చింతోజు నాగేశ్వరరావు, సీత దంపతులు వుంద్రు శ్యామ్‌బాబు, వరలక్ష్మి దంపతులు, గజ్జల కృష్ణమూర్తి, మణికుమారి, పెనుగొండ ఉపేంద్రరావు, సరిత దంపతులు, నూకల శ్రీనివాసరావు, వాణిశ్రీ దంపతులు, మిట్టపల్లి సత్యంబాబు, రాజ్యలక్ష్మి దంపతులు, నూకల ప్రసాద్‌రావు, అన్నపూర్ణ దంపతులు, రంగా సింహాద్రి, ఝాన్సి దంపతులు, ఏడునూతల బుచ్చిరామారావు, శ్రీదేవి, నాళ్ళ నాగేశ్వరరావు, నాగ మల్లేశ్వరి దంపతులు, గుంటి రవి, పద్మ దంపతులు, లయన్స్ సభ్యులు ఫాస్ట్ గవర్నర్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, లగడపాటి ప్రభాకర్‌రావు, ఏపూరి రాజారావు, పులి కృష్ణార్జున్‌రావు, వజినేపల్లి చక్రవర్తి, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, పుప్పాల అనంతరామయ్య, మోదుగు లక్ష్మయ్య, రాయపూడి నారాయణరావు, కొల్లా రాంబాబు, హనుమాయమ్మ అతిధులు బంధువులు, బంధుమిత్రులు రిసెప్షన్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నిరుపేదలకు అండగా లయన్స్‌క్లబ్

**వైరా, ఆగస్ట్26,ప్రభాతవార్త:** నిరుపేదలకు అండగా ఎటువంటి పనులు




చేసుకోలేక ఇబ్బందిపడుతన్న నిరుపేదలను లయన్స్‌క్లబ్ ఆఫ్‌వైరా ఎల్లవేళలా అందిస్తుందని లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. క్లబ్ ఉపాధ్యక్షులు కొల్లా రాంబాబు అధ్యక్షతన జరిగిన రాయపూడి వెంకటేష్, రజిని దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని వారి సహకారంతో నిత్యవసర సరుకులు అందజేశారు. అనంతరం కేకట్ కటింగ్ చేసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మధర్‌థెరిస్సా జయంతి వేడుకల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డాక్టర్‌ఓటయ్య మదర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాల వేశారు. మధర్‌థెరిస్సా చేసిన సేవలు సృష్టి ఉన్నంతకాలం గుర్తుంచుకునే విధంగా చేశారని ఎంతోమంది కుష్టు వారిని ఆదరించి వారికి అండగా ఉన్నారని, నేటికి ఆమె స్థాపించిన సంస్థల ద్వారా సేవలు కొనసాగడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ పిఆర్‌వో ఏపూరి రాజారావు, నూకల ప్రసాదరావు, చింతోజు నాగేశ్వరరావు, నాళ్ళ నాగేశ్వరరావు, నాగమల్లేశ్వరి, రాయపూడి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

నోట్ పోటో కలదు

# సూర్యతండా పంచాయితీలో పారిశుద్ధ్య కార్యక్రమం

### డ్రైనేజీలను జేసీబీ ద్వారా పూడిక తొలగింపు

### పరిసరాల పరిశుభ్రత పాటించండి

### సీజనల్ వ్యాధుల నిర్మూలనకు సహకరించండి...

### పంచాయితీ కార్యదర్శి సంతోష్.



**కారేపల్లి, ఆగస్టు 26,, ప్రభాతవార్త:** సింగరేణి మండలం సూర్యతండా గ్రామపంచాయితీలో సోమవారం గ్రామ పంచాయితీలో కచ్చా డ్రైనేజీలో జేసీబీ ద్వారా పూడికను తొలగించారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి సంతోష్ పర్యవేక్షణలో గ్రామ సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ స్దానిక ప్రజలకు పారిశుద్ద్యంపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రధానంగా సీజనల్ వ్యాధులు నిర్మూలన పరిసరాల పరిసరాల పరిశుభ్రత అంశాలపై పలు సూచనలను అందజేశారు. దోమల వ్యాప్తిని నిరోధించే క్రమంలో గ్రామ పంచాయితీ చేపట్టిన చర్యలకు సానుకూలంగా ప్రజలు స్పందించాలన్నారు. ఇండ్లలో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడూ శుభ్రం చేసుకోవాలని తెలిపారు. ప్రదాన రహదారులు వివిధ కాలనీలలో చెత్తా చెదారం తొలగించి పంచాయితీ ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్‌కు తరలించారు.



# న్యాయం కోసం పోరాడుతా, బాధిత యువతి చంద్రకళ

*భీమదేవరపల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త :*



న్యాయం స్థానంలో న్యాయం కోసం పోరాడుతా అని బాదిత యువతి చంద్రకళ ఆవేదన వ్యక్తం చేసింది. సోమవారం రోజున ప్రభాతవార్తకు ప్రెస్ నోట్‌న వివరాల ప్రకారం మేజర్ గ్రామ పంచాయితీ ముల్కనూర్ గ్రామానికి చెందిన బొల్లంపల్లి రామచంద్ర రెండవ కుమారుడైన బొల్లంపల్లి రంజిత్ ఉద్యోగ రీత్యా ఆంధ్రప్రదేశ్ రాష్టం రాజమండ్రి జిల్లాలో ప్రైవేట్ ఆస్పత్రిలో పనిచేస్తూ పరిచయం ఏర్పరచుకొని ప్రేమిస్తున్నాను అని వెంటపడి చర్చిలో పెళ్లి చేసుకొని పది సంవత్సరాలు కాపురం చేసి భార్యగా పరిచయం చేసి తన కుటుంబ సభ్యులకు భయపడి స్వగ్రామంలో ఉండి ఆచూకి తెలపకపోవడంతో తన ఇంటి వద్దగత 15 రోజులుగా న్యాయపోరాటం చేసిన రంజిత్ సోదరుడైన బొల్లంపల్లి రాజు తన ఆర్థిక అంగ బలంతో అన్యాయం చేయాలని చూసిన పోలీస్ సిబ్బంది, దళిత సంఘం నాయకులు, మహిళా సంఘం నాయకులు, పత్రికా మిత్రులు నాకు అండగా ఉండినందుకు పత్రిక ముఖంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. వేడుకున్నారు. నాకు న్యాయం జరిగే వరకూ న్యాయస్థానంలో పోరాడుతానని ఆవేధన వ్యక్తం చేశారు.

# మద్యం దుకాణంలో దొంగతనం

## మద్యం దుకాణంలో దొంగతనం

### రూ.2.50లక్షల నగదు చోరీ

*గూడూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త*





మండల కేంద్రంలోని ఓ మద్యం దుకాణంలో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. మద్యం దుకాణం వెనుకవైపు ఉన్న రేకుల షెడ్డు మీదికి ఎక్కి లోపలికి దిగిన దొంగ కౌంటర్ సొరుగులో ఉన్న డబ్బును దొంగిలించాడు. దొంగ దుకాణంలోకి చొరబడి డబ్బులు తీసుకొని తిరిగి బయటకు వెళ్లేదంతా దుకాణంలో అమర్చి ఉంచిన సిసి కెమెరాల్లో రికార్డయింది. కాగా రెండు రోజులుగా బ్యాంకు సెలవులు ఉండడంతో అమ్మకాలకు సంబంధించిన డబ్బు రూ. 2.50 లక్షలు దుకాణం కౌంటర్‌లోనే ఉంచామని, చోరీకి పాల్పడ్డ దొంగ మొత్తం డబ్బులను ఎత్తుకెళ్లాడని మద్యం దుకాణం యజమాని పూనెం ప్రశాంత్ తెలిపాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. దుకాణం నిర్వాహకులతో మాట్లాడి వివరాలు సేకరించారు. అనంతరం క్లూస్ టీం కూడా మద్యం దుకాణాన్ని పరిశీలించి వేలిముద్రలు సేకరించుకొని వెళ్లారు. కాగా మద్యం దుకాణ యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సిసి పుటేజీల ఆధారంగా దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రంలో కృష్ణాష్టమి సందడి

*గూడూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త*



పట్టణంలోని ఎస్సీ కాలనీలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రంలో కృష్ణాష్టమి సందర్భంగా సోమవారం పలు కార్యక్రమాలు నిర్వహించి సందడి చేసారు. లబ్దిదారులుగా ఉన్న చిన్నారులతో శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలు చేపట్టిన ప్రదర్శన కాలనీ వాసులను ఆకట్టుకుంది. వారు చేసిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రమతో పాటు పలువురు ఆ కాలనీ లబ్దిదారులు పాల్గొన్నారు.

# హనుమాన్ చాలీసా శిలాఫలకం అందజేత

*గంగారం, ఆగస్టు 26, ప్రభాతవార్త*



మండలంలోని కోమట్లగూడెం గ్రామంలో ఉన్న కోదండరామాలయానికి హనుమాన్ ఛాలీసా చెక్కిన గ్రానైట్ పలకాన్ని గంగారం ఎస్ఐ రవికుమార్ అందజేసారు. ఈమేరకు కృష్ణాష్టమి సందర్భంగా సోమవారం ఆలయాన్ని సందిర్శించిన ఎస్ఐ ఆలయంలోని సీతారాములను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తన స్వంత ఖర్చుతో చేయించిన హనుమాన్ చాలీసా పలకాన్ని ఆలయానికి బహుకరించారు. కాగా ఆలయానికి హనుమాన్‌చాలీసా అందజేసిన ఎస్ఐ రవికుమార్‌ను ఆలయ కమిటీ చైర్మన్ సైప సురేష్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ వైస్‌చైర్మన్ ప్రతాపని శ్రీకాంత్, దుర్గం వెంకన్న, సైప రాంచందర్, గొగ్గెల లక్ష్మయ్య, ప్రభాకర్, ముత్తయ్య, కొండూరు సంతోష్, పూజారి శివతిహారి, సునారి వెంకన్న, శశి, మల్లయ్య పాల్గొన్నారు.

# కస్తూర్బాలో కృష్ణాష్టమి వేడుక

*గంగారం, ఆగస్టు 26, ప్రభాతవార్త*



గంగారంలోని కస్తూర్బా పాఠశాలలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉట్లు కొట్టి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ వంక సుజాత, ఉపాధ్యాయులు పద్మ, సుకన్య, సబిత, యాకమ్మ, సుమ, మౌనిక, దేవి, సవిత, సంజీవరాణి, సుకన్య, సంధ్యారాణి, కల్పన, రమ పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

# చోరీకి విఫలయత్నం

## పట్టుకొని దేహశుద్ధి

*గూడూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త*

మండలంలోని లక్ష్మీపురం క్రాస్‌రోడ్డు వద్ద నలుగురు యువకులు చోరీకి యత్నించి పట్టుబడిన సంఘటన సోమవారం తెల్లవవారుజామున జరిగింది. నలుగురిలో ఒకరు తప్పించుకుపోవడంతో గ్రామస్తులు మిగతా ముగ్గురిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. లక్ష్మీపురం క్రాస్‌రోడ్డు వద్ద రెండు కుటుంబాలకు చెందిన వారు షాపులు నిర్వహిస్తుంటారు. ఈ క్రమంలో సోమవారం తెల్లవారుజామున ఆ ప్రాంతానికి చేరుకున్న నలుగురు యువకులు చోరీకి యత్నిస్తున్న క్రమంలో కుక్కలు మొరగడంతో మేలుకొని బయటకు వచ్చిన ఆ కుటుంబాల వారు యువకులను పట్టుకునే ప్రయత్నం చేయగా అందులో ఒకరు తప్పించుకుపోయారని, ముగ్గురిని పట్టుకొని పోలీసులకు అప్పగించామని దుకాణదారులు తెలిపారు. గతంలో కూడా పలు మార్లు తమ దుకాణాల్లో చోరీలు జరిగాయని తెలిపారు. కాగా ఈ యువకుల్లో మండలంలోని గుండెంగకు చెందిన వారు ఇద్దరు ఉండగా బయ్యారం, ఇంటికన్నెకు చెందిన వారు ఇద్దరున్నట్లు ఆ యువకులే స్వయంగా అక్కడి వారికి తెలిపినట్లు తెలిసింది. కాగా బాధితుల ఫిర్యాదు మేరకు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు.

# విద్యుత్ మోటారు చోరీ

*గూడూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త*

మండలంలోని నాయకపల్లి గ్రామంలో రేక వెంకన్న అనే రైతుకు చెందిన విద్యుత్ మోటారు చోరీకి గురైంది. గ్రామ శివారులోని మహబూబాబాద్‌కు వెళ్లే రహదారి పక్కనే ఉన్న తన పొలంలోని వ్యవసాయబావిలో ఉన్న సబ్‌మెర్సిబుల్ మోటారును దానికున్న పైపును కట్‌చేసి దొంగలు ఎత్తుకెళ్లారని రైతు వెంకన్న తెలిపారు. ఆదివవారం సాయంత్రం వరకు పొలానికి నీళ్లు పెట్టి రాగా సోమవారం ఉదయం వెళ్లి చూసే సరికే బావిలో మోటర్ లేదని, పైపు కట్ చేసి ఉందని తెలిపాడు. చోరీకి గురైన విద్యుత్ మోటారు విలువ రూ. 25వేలు ఉంటుందని బాధితుని కుమారుడు కుమారస్వామి తెలిపాడు. ఈ సంఘటనపై అదేరోజు గూడూరు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపాడు.

# ఉప్పరపల్లిలో కృష్ణాష్టమి వేడుకలు

*కేసముద్రం, ఆగస్టు 26, ప్రభాతవార్త*



మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో అక్కడి యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో యాదవ కుటుంబాల వారు ఆటపాటలతో పండుగ సందడి చేసారు. గ్రామ సెంటర్‌లో ఉట్టి కొట్టే వేడుకను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. చిన్న పిల్లలు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణల్లో గ్రామస్తులను అలరించారు. మండలంలోని పలు గ్రామాల్లో కూడా కృష్ణాష్టమి వేడుకల సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి యాదవ సంఘం ప్రతినిధులు ఎసళ్ల సత్యనారాయణ, రాజు, వెంకన్న, సతీష్, స్వామి, వెంకన్న, కృష్ణ, బీరయ్య, రేమో, రాజమల్లు పాల్గొన్నారు.

# కృష్ణాష్టమి వేడుకలలో జివిఆర్

*మానకొండూర్, ప్రభాతవార్త :*



మానకొండూర్ మండల కేంద్రంలోని గడిమహాల్ వద్ద సోమవారం కృష్ణాష్టమి సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా ఉట్టికొట్టే కార్యక్రమంలో యువకులు పాల్గొని పోటీ పడ్డారు. ఈవేడుకల్లో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు, మాజీ జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, యువకులు పాల్గొన్నారు.

# కోటగుళ్ళలో గవర్నర్ పర్యటనకు భారీ బందోబస్తు

**-భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు**

*గణపురం, ఆగస్టు 26, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని కాకతీయ కళాక్షేత్రం గణపేశ్వరాలయం కోటగుళ్ళులో రేపు సాయంత్రం 3 గంటలకు గవర్నర్ కోటగుళ్ళు సందర్శన సందర్భంగా భారీగా పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేసినట్లు భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు తెలిపారు. సోమవారం పోలీస్ సిబ్బందితో కలిసి పార్కింగ్ స్థలాలను, ఆలయ ప్రదేశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..గవర్నర్ పర్యటన సందర్భంగా బందోబస్తులో 2 డిఎస్పీలు,4 సీఐలు, 6 ఎస్సైలు, 150 మంది సివిల్



పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నట్లు తెలిపారు. పర్యటనలో పాసులు కలిగి ఉన్న వారిని మాత్రమే లోపలికి అనుమతి ఇస్తామని తెలిపారు. చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్, గణపురం ఎస్ఐ రేఖ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌సేన జిల్లా అధ్యక్షునిగా వీసం భరత్ రెడ్డి

*గణపురం, ఆగస్టు 26, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేటీఆర్ సేన అధ్యక్షులుగా వీసం భరత్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర శాఖ అధ్యక్షుడు మెంగాని మనోహర్ సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్‌ను భరత్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా కెటీఆర్ సేన అధ్యక్షునిగా నియమించిన బిఆర్ఎస్ రాష్ట్ర జిల్లా నాయకులకు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ పటిష్టత కోసం నిరంతరం కృషి చేస్తానని పార్టీ ఆదేశాలనుసారం పనిచేస్తానని తెలిపారు.

## విలాసాగర్‌లో యూత్ కాంగ్రెస్ సభ్యత్వ నమోదును ప్రారంభించిన పూసాల శశికాంత్

*కాటారం, ఆగస్టు 26, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికలో బాగంగా సోమవారం కాటారం మండలం విలాసాగర్ గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని యూత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూసాల శశికాంత్ ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి యూత్ నాయకులు శశికాంత్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీను బాబులు యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో వారి ప్యానెల్ అభ్యర్థులను బరిలో నిలిపారని, కావున విలాసాగర్ గ్రామంలో అధిక సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేసి అధిక మెజారిటీతో గెలిపొందెలా సభ్యత్వ నమోదు చేయాలని కోరారు. అలాగే మంథని నియోజకవర్గంలోనే కాటారం మండలం సభ్యత్వ నమోదులో మొదటి స్థానంలో నిలిచేలా ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని తెలిపారు. యూత్ కాంగ్రెస్ నాయకులు కాపారాబోయినా సందీప్, అట్టెం హరీష్, సుంకరి సాయి, షేక్ అంజాద్, షేక్ ఆన్సర్, షేక్ ఫాజిల్, షేక్ కైపుద్దీన్ పాల్గొన్నారు.

## మైలారంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

*గణపురం, ఆగస్టు 26, ప్రభాతవార్త*

మండలంలోని మైలారం గ్రామంలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రమాంలోని దేవాదాయ శాఖ కమిటీ ఛైర్మన్ జిట్టా కేసిఆర్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించగా గ్రామంలోని యువకులు, చిన్నారులు కృష్ణుడి వేషాధరణ ధరించి గ్రామంలోని పలు వీధులలో ఏర్పాటు చేసిన ఉట్టీలను కొట్టి కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో యూత్ నాయకులు పబ్బ శ్రీకాంత్ గౌడ్, పెద్దజు నరసింహ చారి, మండల సుమన్ గౌడ్, పోశాల రాజు గౌడ్, చిలక రాజ్‌కుమార్, బొల్లపల్లి శ్రీనివాస్, రంజిత్ పాల్గొన్నారు.

## నేడు కోటగుళ్లలో గవర్నర్ పర్యటన

**-ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న అధికారులు**

**-కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులు**

**-పనులను పర్యవేక్షిస్తున్న డిఎల్‌పిఓ వీరభద్రం**

*గణపురం, ఆగస్టు 26, ప్రభాతవార్త*



నేడు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లను సందర్శించనున్నారు. మధ్యాహ్నం 3 గంటల నుండి 4 గంటల వరకు ములుగు జిల్లా రామప్ప, జయశంకర్ జిల్లా గణపురం మండలం కోటగుళ్లలో గవర్నర్ పర్యటన కొనసాగనుంది. గవర్నర్ పర్యటనను పురస్కరించుకొని అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. గవర్నర్ రాక సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా కోటగుళ్లలో పారిశుద్ధ్య పనులు 3 రోజులుగా కొనసాగుతున్నాయి విద్యుతన ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతులు చేయడంతో పాటు ట్రాన్స్‌కో ఏఈ వెంకటరమణ ఆధ్వర్యంలో చెట్లను తొలగిస్తున్నారు. డిఎల్‌పిఓ వీరభద్రం ఆధ్వర్యంలో పనులు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ మురళీధర్ రావు, ఎంపీడీఓ భాస్కర్ కార్యదర్శులు హరిచంద్ర రెడ్డి, విజేందర్, హేమంత్, రాకేష్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌విఎంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**-చూపరులను ఆకట్టుకున్న చిన్నారుల వేషాధారణలు**

*మహదేవపూర్(కాటారం), ఆగష్టు 26, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం సూరారం గ్రామంలో గల ఎస్ఎస్‌విఎం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి. విద్యార్థులు గోపిక, శ్రీకృష్ణుని వేషాధారణలతో అలరించారు. ఆటపాటలు, కోలాటలతో చిన్నారులు నృత్యాలు చేశారు. అనంతరం విద్యార్థులు ఉట్టికొట్టే ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమలో సుభాష్ చంద్రబోస్, ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



# కాటారం వార్త

**కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం**

## మహిళాశక్తి ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలి

**-సెర్ఫ్‌సీసీ బాబా**

*గణపురం, ఆగస్టు 26, ప్రభాతవార్త*



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మహిళా శక్తి కార్యక్రమాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని సీసీ బాబా అన్నారు. సోమవారం మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ఆశాజ్యోతి క్లస్టర్‌లో పాడి పశువుల పెంపకం, పెరటికోళ్ల పెంపకం ఫౌల్ట్రీ మదర్ యూనిట్ క్యాంటిన్, మిల్క్ పార్లల్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఎంటర్ ప్రైజేస్ ఈవెంట్ మేనేజ్ మెంట్ మీసేవా, ప్లాస్టిక్ రిసైక్లింగ్ యూనిట్‌పై ఒక రోజు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదనపు ఆదాయం పొందాలంటే అదనపు జీవనోపాధులు ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అందుకు సంబంధించిన శిక్షణ ఆర్థిక వనరులు సంఘం ద్వారా ఏర్పాటు చేస్తామని సీసీ బాబా తెలిపారు. కార్యక్రమంలో వీఓఏలు సరిత, సంధ్యారాణి, సుమలత, స్రవంతి, శ్రీలత, రమ, స్వర్ణలత, షకీలా, పద్మ, అరుణ, కవిత, విజేందర్, రంగానాదా స్వామీ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఆదర్శనగర్ కాలనీలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

*కాటారం, ఆగస్టు 26, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని ఆదర్శనగర్ కాలనీలో సోమవారం శ్రీకృష్ణాష్టమి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కాలనీలో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీకృష్ణ చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో విజేతగా నిలిచిన బొమ్మ స్నితిక రెడ్డికి నగదు బహుమతి రూ. 1,116/-లను మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య సతీమణి తిరుమల ప్రధానం చేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఆత్మకూరి కుమార్ యాదవ్, వెంకటరాజం, ఎల్లారెడ్డి, బాపు, రజాక్, శ్రీనివాస్, వేణుగోపాల్, సతీష్, మహేందర్, శ్రీనివాస రెడ్డి, నవీన్, నందు, రాజు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ ఫిట్ కమిటీల ఎన్నిక

*కోల్‌బెల్ట్, ఆగస్టు26, ప్రభాతవార్త*





తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5, 8 గనులకు ఫిట్ సెక్రటరీలను నియమించినట్లు బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య తెలిపారు. పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కేటికే 5వ గని ఫిట్ సెక్రటరీగా కూచన నరేష్‌నేత, కేటికే 8వ గని ఫిట్ సెక్రటరీగా సందేన రాజేందర్‌లను నియమించినట్లు వెల్లడించారు. గత కొంత కాలంగా ఇద్దరు కూడా యూనియన్‌లో క్రీయాశీలకంగా పనిచేస్తున్నందున నియామకం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రసిడెంట్ నల్లబెల్లి సదానందం, సెంట్రల్ కమిటీ సహాయ కార్యదర్శి రత్నం అవినాష్, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవరకొండ మదు, బాసనపల్లి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. కాగా ఈనెల 27న బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నందున, ఈ సమావేశంకు అద్యక్షులు మిరియాల రాజిరెడ్డి హాజరు అవుతున్నందున నాయకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## డిగ్రీ 2వ, 4వ సెమిస్టర్ పరీక్షా ఫలితాలు విడుదల చేయాలి

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 26 ప్రభాతవార్త :*



డిగ్రీ 2వ, 4వ సెమిస్టర్ పరీక్షా ఫలితాలను తక్షణమే విడుదల చేయాలని పీడీఎస్‌యు ఆధ్వర్యంలో డిమాండ్‌చేశారు. ఈసందర్భంగా పీడీఎస్‌యు కార్యవర్గం కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డికి వినతిపత్రం అందచేశారు. అనంతరం కేయూ కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ పీజీ, ఎంబీఏ ఎంట్రెన్స్ కౌన్సిల్ మొదలు కావడంతో సర్టిఫికెట్ వెరిఫికేసన్ కొరకు డిగ్రీ సర్టిఫికెట్స్ అవసరం ఉండగా ఇంతవరకు 2వ, 4వ సెమిస్టర్ పరీక్ష ఫలితాలు ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో కేయూ అధికారులు చెలగాటమాడుతున్నారని అన్నారు. గత సంవత్సరంలోనే డిగ్రీ సెమిస్టర్ పరీక్ష ఫలితాలు పీజీ, ఎంబీఏ కౌన్సిల్ అయిపోయాక ఇవ్వడంతో చాలామంది విద్యార్థులు అడ్మిషన్లు పొందలేకపోయారని, ఎందరో విద్యార్థులు సంవత్సర కాలం సమయాన్ని వృధా చేసుకున్నారన్నారు. దీనికి కారణం అధికారుల నిర్లక్ష్య వైఖరి అని, మరోసారి విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకోవద్దన్నారు. కార్యక్రమంలో వంశీ, కేశవ తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణతోనే ఎస్సీ వర్గీకరణ

**-డా.కొట్టే భాస్కర్**

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 26 ప్రభాతవార్త :*



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని కేయూ ఎస్‌డీఎల్‌సీఈ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు డా.కొట్టే భాస్కర్ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను న్యూశాయంపేట మాదిగ ఎంప్లాయిస్ సంఘం నేతలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా డాక్టర్ కొట్టే భాస్కర్ మాట్లాడుతూ తరతరాలుగా ఎస్సీల్లో మాదిగలు వెనుకబడి అట్టడుగు స్థాయిలోనే ఉన్నారని, ఎస్సీ ఉపవర్గీకరణతోనే మాదిగలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. వర్గీకరణతో మాదిగలకు న్యాయం జరుగుతుందని, భవిష్యత్ తరాలకు దిక్సూచిగా నిలుస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యూశాయంపేట మాదిగ ఎంప్లాయిస్ యూనియన్ జాతీయ నేతలు కుమ్మరి రాజన్న, రాష్ట్ర నాయకులు ఆకారం మురళి, తోట శ్రీనివాస్, కొట్టెభాస్కర్, కొట్టె ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మాదిగ ఎంప్లాయిస్ నేతలు మందకృష్ణ మాదిగ చిత్రపటాన్ని కృష్ణ మాదిగకు అందచేశారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

*పర్వతగిరి, ఆగస్టు 26, ప్రభాతవార్త*



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన నరుకుడు యాకమ్మ ఇటీవల మృతిచెందగా దశదిన కార్యక్రమాన్ని పురస్కరించుకొని మృతురాలు చిత్రపటానికి పూలు చల్లి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, ఆర్ఎస్పీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై జరుగుతున్న దాడులపట్ల నిరసన

*నర్సంపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త*



రాష్ట్రంలో రోజు రోజుకు జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు నర్సంపేట డివిజన్ సీనియర్ జర్నలిస్టు నాయకుడు గొడిశాల సదానందంగౌడ్ తెలిపారు. కొండంగల్ నియోజకవర్గంలోని కొండారెడ్డిపల్లె గ్రామంలో న్యూస్ కవరేజ్ కోసం వెళ్లిన మహిళా జర్నలిస్టులపై కొందరు వ్యక్తులు చేసిన దాడుల పట్ల నర్సంపేట డివిజన్ పరిధి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో ర్యాలీ నిర్వహించి అమరవీరుల స్థూపం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సదానందంగౌడ్ మాట్లాడుతూ మీడియా స్వేచ్ఛను హరించే విధంగా కొందరు అక్రమ మార్కులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మహిళా జర్నలిస్టులపై దాడులకు పాల్పడ్డ వ్యక్తులపై ప్రభుత్వ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు బుర్ర వేణుగౌడ్, ముంతోజు కిరణ్, ఆగారపు స్వామి, మహాదేవుని జగదీష్, కందుల శ్రీనివాస్‌గౌడ్, రాగం నరేందర్, పిట్టల కుమార్, మోహన్, నరేష్, రమేష్, శోభన్, ఇబ్రహీం, అఖిల్, సాయి, శ్రీకాంత్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న శ్రీకృష్ణాష్టమి వేడుకలు

*చెన్నారావుపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త*



శ్రీకృష్ణాష్టమి వేడుకలు మండలంలోని సోమవారం కనుల పండగ జరిగాయి. శ్రీకృష్ణుడు గోపికల వేషాదారణలతో చిన్నారులు ఆకట్టుకున్నారు. ఈ వేడుకను పురస్కరించుకొని మండల కేంద్రంలోని సిద్దార్థ గురుకుల హైస్కూల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి, ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాలలకు విద్యార్థులు శ్రీకృష్ణుని గోపికల అవతారంలో ప్రత్యేక ఆకర్షగా నిలిచారు. అలాగే పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం అండెం కరుణారెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రభోధ సేవా సమితి ఆధ్యర్యంలో కాగా మండలంలోని జల్లి గ్రామంలో ప్రభోధ సేవా సమితి జిల్లా శాఖ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. త్రిమత ఏకైన గురువు ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి త్రైత సిద్ధాంత ఆధికర్త శ్రీభగవాన్ స్వామి ఆశీస్సులతో ఈ వేడుకలు చేపట్టారు. అలాగే మండల కేంద్రంల త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు ఓంప్రకాష్, ఆచారి మాజీ ఎంపిపి జక్క అశోక్, భాస్కర్, బాబు, క్రాంతి, కృష్ణ, కుల పెద్దలు కమిటీ సభ్యులు కిరణ్, విక్రం తదితరులు పాల్గొన్నారు.

## హసన్ పర్తి గాంధీ నగర్‌లో కృష్ణాష్టమి వేడుకలు

*హసన్ పర్తి, ఆగస్టు 26, ప్రభాతవార్త:*

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తి మండల కేంద్రంలోని గాంధీ నగర్‌లో శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. గాంధీ నగర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించుకున్న ఈ వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని వేడుకలను ప్రారంభించారు. కాలనీలోని చిన్నపిల్లలు కృష్ణుని వేషధారణతో హాజరై గ్రామ ప్రజలను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. అనేక సంవత్సరాలుగా గాంధీ నగర్ కాలనీవాసులు ఐక్యమత్యంతో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించుకోవడం సంతోషదాయకమని తెలిపాడు. అదేవిధంగా పండుగల ద్వారా ప్రజల మధ్య ఉన్న ఐక్యమ్యం, సంస్కృతి, సాంప్రదాయాలను మన వారసులకు పరిచయం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు పావిశెట్టి శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కిరణ్, సీనియర్ నాయకులు పిట్టల కుమారస్వామి, వెంకటస్వామి, దేకొండ బిక్షపతి, పోతురాజు ప్రభాకర్, పెద్దమ్మ, శ్రీనివాస్, ఎలిగేటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## వీసీ నియామకం చేయడంలో ప్రభుత్వం జాప్యం సరికాదు

*ప్రభాతవార్త- బాలసముద్రం:*




తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విద్యార్థుల హామీలను వెంటనే అమలు చేయాలని అన్ని హామీలను అమలు చేస్తున్నామన్న సీఎం రేవంత్‌రెడ్డి విద్యార్థులకు ఇచ్చిన హామీలను కూడా వెంటనే అమలు చేయాలని రాష్ట్రంలో విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి వీసీల నియామకల జాప్యం లేకుండా వెంటనే నియమించి, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అద్యక్షుడు కసరెడ్డి మణికంఠరెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. హనుమకొండ హరిత కాకతీయలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి మణికంఠరెడ్డి, పుట్ట లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శిమణికంఠరెడ్డి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం సమస్యలతో సతమతమవుతుందని, గురుకుల విద్యార్థుల మరణాలు బాధాకరమని గురుకులాల్లో విద్యార్థులకు మౌళిక సదుపాయాలు వారికి ఉన్న సమస్యలు పరిష్కరించి కల్పించి విద్యార్థులకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉండాలని గురుకులాల్లో జరిగిన మరణాలపై విచారణ జరిపించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తున్నామని చెబుతున్న సీఎం రేవంత్‌రెడ్డి మీ వద్దే విద్యాశాఖ ఉంది కదా మరి ఎందుకు విద్యారంగానికి ఇచ్చిన హామీలను అమలుకు కృషి చేయడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అద్యక్షుడు ఊట్కూరి ప్రణీత్, కార్యదర్శి బాషబోయిన సంతోష్, జిల్లా ఆఫీస్ బేరర్స్ రవితేజ, జిల్లా సమితి సభ్యులు పసుల వినయ్, పాల్గొన్నారు.

## కలకత్తా హత్యాచార ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి

**-టి.జుడా.రాష్ట్ర చైర్ పర్సన్ డా.దుబ్బాల శ్రీనాథ్**

*ప్రభాతవార్త- బాలసముద్రం:*




పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కలకత్తాలో గల ఆర్‌జికార్ ఆస్పత్రిలో ట్రేనీ వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, హత్య ఘటన చాలా అమానుషమని ఇలాంటి ఘటనలు పునారావృతం కాకుండా ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు చేపట్టి విద్యార్థినిలకు, స్త్రీలకు రక్షణ కల్పించాలని తెలంగాణ జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ (టీజేయూడీఏ) రాష్ట్ర చైర్ పర్సన్ దుబ్యాల శ్రీనాథ్, కేంద్ర, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సోమవారం హన్మకొండలోని ఏకశిల పార్కులో వైద్య విద్యార్థినికి న్యాయం జరిపించాలని కోరుతూ తెలంగాణ జూనియర్ డాక్టర్లు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించి కార్నర్ మీటింగ్ నిర్వహించారు. సుప్రీం కోర్టు తీర్పును గౌరవించి ఎంజీఎంలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తూనే, డ్యూటీ ముగించుకున్న తర్వాత సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను గత పది రోజులుగా చైతన్యవంతం చేస్తున్నామని తెలిపారు. ఈ ర్యాలీలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాకతీయ యూఇవర్సిటీ పీహెచ్‌డ్డీ స్కాలర్ బి.నరసింహరావు, పాల్గొని సంపూర్ణ మద్దతు ప్రకటించటం జరిగిందన్నారు. కాకతీయ మెడికల్ కాలేజ్ (కెఎంసీ) జూనియర్ డాక్టర్లు డా.లోకేష్, డాక్టర్ కశ్యాబ్, డా.కావ్య, డా.నిఖిల్, డా.దివ్య, డా.అష్రాఫ్, డా.అమిత్, డా.భవ్య, డా.నవనీత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

*గోవిందరావుపేట, ఆగష్టు 26, ప్రభాతవార్త :*

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను సోమవారం మండలంలోని పలు గ్రామాలలో పసర రాంపూర్, గోవిందరావుపేట, చల్వాయి, దుంపెల్లి గూడెం, కర్లపల్లి, మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా గ్రామాలలో ప్రజలు భక్తి శ్రద్ధలతో శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కొంత మంది భక్తులు ఇళ్లలో రుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణ భగవానుడి చిత్ర పటాలు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు తమ పిల్లలకు శ్రీకృష్ణుడు, యశోధల వేషధారణలతో అలంకరించి సంబరాలు చేసుకున్నారు. ఇళ్లముంగిట సుద్దముక్కతో చిన్నిచిన్ని పాదాలను వేసి చిన్ని కృష్ణున్ని తమ ఇళ్లలోకి ఆలయం ఆవరణలో చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు పలువురిని అలరించాయి. అదేవిధంగా చిన్నారులు వేసిన శ్రీకృష్ణుడి, గోపిక వేషధారణలు ఆకట్టుకున్నాయి. శ్రీ సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో పసర రాంపూర్‌లో సాయంత్రం ఉట్లోత్సవం నిర్వహించారు. అదేవిధంగా గోవిందరావుపేట గోవిందరాజుల గుడి ఆలయంలో ఉట్టి కొట్టడానికి యువత ఉత్సాహంగా పాల్గొని పోటీపడ్డారు. రాంపూర్‌లో ఈ పోటీని చూడటానికి భక్తులు, గ్రామ ప్రజలు విచ్చేసారు. యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. తిలకించడానికి గ్రామస్తులు మహిళలు ఆనందోత్సవాలతో భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రాత్రిలో ప్రత్యేకంగా భక్తులకు ఎలాంటటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను యూత్ సభ్యులు ఏర్పాటు చేశారు. మద్దినేని బన్నీ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి



మాట్లాడుతూ, కుల మతాలకు అతీతంగా జరుపుకొనే పండుగ కృష్ణాష్టమి అని అన్నారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో యాదవ కులస్తులతో పాటు పసర రాంపూర్ యూత్ యువకులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి ఈరబోయిన సంపత్ యాదవ్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలు మహోన్నతమైనవని, వీటిని భావితరాలకు అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతల శేఖర్, సప్పిడి సతీష్ రెడ్డి, వీరబోయిన సంపత్, జాల ప్రసాద్, సుతారి నవీన్, కోడి రవి, శివ నరసాయి, కోడిశేఖర్, మద్దినేని ఉదయ్, కోహుల్, సందీప్, కొల్లూరు, సంతోష్, తత్తరి సన్నీ మరియు గ్రామ ప్రజలు యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# రంగాపురం హైస్కూల్‌పై ఐటిడిప నిర్లక్ష్యం ఎందుకో....?





**ఇటీవల బధిలీల్లో ఉపాధ్యాయులు రాకపోవడం**

**డీడీ చేతివాటం చూపించివుంటారని విమర్శలు**

**పారిశుధ్య పనులకోసం ఇద్దరు వర్కర్లా**

**ఐటిడిఏ పీవో ఒక సారి పాఠశాలను సందర్శించాలని వినతి**

**అయోమయంలో ఉపాధ్యాయ బధిలీలు**

**నేటికి పూర్తి కాని బధిలీల బాగోతం**

**మేడారం, ఆగస్టు 26,ప్రభాతవార్త:** గిరిజన పిల్లలు చదువుకునే హైస్కూల ్లపై ఐటిడిఏకు నిర్లక్ష్యం ఎందుకో అని గిరిజన సంఘాలు ఆరో పిస్తున్నారు. ములుగు జిల్లా సరిహద్దులో ఉన్నటువంటి ఆశ్రమ హైస్కూల ్కు ఇటీవల జరిగిన బధిలీల్లో ఉపాధ్యాయులను డీడీ పంపక పోవడం నిర్లక్ష్యం కాదా అని ప్రశ్నిస్తున్నారు. గిరిజన సంక్షేమశాఖలోనే రంగాపురం హైస్కూల్ వంద ఏళ్లపాటు విద్యాబోధనలో పేరు గాంచింది. అలాంటిది ఐటిడిఏ అధికారులు కొందరు మైదాన ప్రాంత ఉపాధ్యాయులు కలిసి హైస్కూల్‌ను ఆగం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే పేరు పొందిన రంగాపురం ఆశ్రమ హైస్కూల్‌పై పగబట్టి ఉపాధ్యాయులను రాకుండా చేశారా . 35 ఏళ్లుగా భవనాలు, విద్యుత్ సౌకర్యం, విద్యార్థులకు పెద్ద క్రీడా మైదానం ఉంది. వంట వర్కర్లు కూడా గత నెల వరకు పని చేశారు.

వారి వద్ద ఇటీవల జరిగిన బధిలీల్లో డీడీ అంతో ఇంతో తీసుకొని వేరే పాఠశాలలకు బధిలీ చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. పిల్లలు లేని ఈ హైస్కూల్‌కు ఇద్దరు వర్కర్లను పంపించడం ఔచిత్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. బధిలీల పక్రియ నిరంతరంగా సాగకపోగా, అప్లికేషన్‌లు ఆన్‌లైన్‌లో చేసుకోవాలని చెప్పడం వెనుక డీడీ ముఖ్య పాత్ర పోషించినట్లు గిరిజన సంఘాలు విమర్శిస్తున్నారు. ఎప్పుడో పూర్తి కావాల్సిన బధిలీలు ఇంకా పూర్తికాక పోవడం పై ఆంతర్యమేమిటని అంటున్నారు. జిల్లా కలెక్టర్ గాని, ఐటిడిఏ పీవో గాని రంగాపురం హైస్కూల్‌పై దృష్టి సారించి యదావిధిగా న డిచే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఈ పాఠశాల చుట్టూ వీరాపురం, రంగాపురం, కొత్తపల్లి, యల్లాపురం, పక్కనే గల దామెరతోగు, ఖమ్మం జిల్లా నుండి చొప్పాల గ్రామం పిల్లలు వచ్చేవారు. ఐటిడిఏ అధికారులు, మైదాన ప్రాంత ఉపాధ్యాయులు తెర చాటు రాజకీయం మూలంగా పిల్లలు రాకుండా చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దృష్టి పెట్టి రంగాపురం పాఠశాలకు పూర్వ వైభవం వస్తుందని పలు గిరిజన సంఘాలవారు కోరుతున్నారు.

# గుడివాడ గ్రామంలో నూతనంగా కంఠమహేశ్వర స్వామి దేవాలయం

*కేతేపల్లి, ఆగష్టు 26, ప్రభాతవార్త:*

నల్లగొండ జిల్లాకు చెందిన గుడివాడ గ్రామంలో కంఠమహేశ్వర స్వామి దేవాలయాలు నూతనంగా నిర్మంచుకోవడం జరిగింది. గ్రామంలో గౌడ సంఘ పెద్ద మనుషులు గౌడ కుటుంబీకులు అందరూ కలిసి అందరూ కంఠమహేశ్వర స్వామి దేవాలయాలు చేరుకొని అక్కడ ప్రతి ఒక్కరు కాషాయ బట్టలు ధరించి మాలాధారణ చేయడం జరిగింది. ఈ మాలాధారణలో ఐదు రోజులు నిష్టగా ఉండి పూజలు జరిపిస్తారు. విగ్రహ ప్రతిష్టకు ముందుండి నడిపిస్తారు. అంతేకాకుండా రెండు పూటలు మాత్రమే ఉదయం టిఫిన్ పండ్లు సాయంత్రం టిఫిన్ పండ్లు మారతమే ఆరగించి ఐదు రోజులు నిష్టగా పూజలు చేస్తారు. అంతేకాకుండా కటిక నేలపై కింద మాత్రమే పడుకుంటారు. హోమాలు విగ్రహాల ఊరేగింపు పూజలు బోనాలు, గంపలు కడతారు కొత్త బిందెలతో అభిషేకాఉ ఉంటాయి. శనివారం మేకపోతులను గొర్రెపోతులను కోసుకొని చుట్టాలని పిలిపించుకొని అందరూ కలిసి పండుగ చేసుకుంటారు. మొట్టమొదటి రోజు రావడంతో ప్రజలందరూ మాలలు ధరించి సాయంత్రానికి విగ్రహ యాత్ర ఊరేగింపు చేసి రేపు పూజాలతో రేపు విగ్రహ ప్రతిష్ట ఉంటుందని పెద్ద మనుషులు తెలియజేశారు. ఒక్కొక్క గుడిలో ఒక్కొక్క విగ్రహం చొప్పున ఇలా ఆరు విగ్రహాలు వీటన్నిటి ముందు పోతురాజు విగ్రహం ఉంటుంది. ఇలా ఈకార్యక్రమంలో ఐదు రోజులు జరుగుతాయి. కమిటి పెద్దమనుషులు గౌడ సంఘం పెద్ద మనుషులు తెలియజేశారు. ఈకార్యక్రమంలో దాదాపు గౌడ కులస్తులు 500 నుండి 1000 మంది పాల్గొనడం జరిగింది.



# ములుగు వార్త

## వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

*ఏటూర్‌నాగారం, ఆగష్టు 26, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామివారి ఆలయంలో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు యల్లాప్రగడ నాగేశ్వరరావు శర్మ ఆధ్వర్యంలో రాధాకృష్ణులకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు హరే రామ హరే కృష్ణ .. అనే నామ స్మరణలతో భజరే నందగోపాల అంటూ భజనలు, నృత్యాలు చేశారు. చిన్నారులు శ్రీ కృష్ణుడు, గోపికల వేషదారణలతో అలరించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమంలో చిన్నారులు, యువకులు, కమిటీ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని ఉట్టి కొట్టి పలు బహుమహుతులు అందుకున్నారు. సాయంత్రం రాధా కృష్ణులను పూర వీధుల గుండా ఊరేగించారు. ఈసందర్భంగా మహిళలు చిన్ని కృష్ణ చేరె నిన్ను కొలుతూ అంటూ మంగళహారతులు ఇచ్చి తీర్ద ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కత్తెర శ్రీనివాస్, దీన బాంధవ స్వామి, అలువాల శ్రీనివాస్, పెండ్యాల సంతోష్, బాలినె ప్రసాద్, ఇర్సవడ్ల రాంమ్మూర్తి, సోమయ్య, నాగేశ్వరరావు, వైకుంఠం, కందకట్ల రమేష్, శ్రీ కృష్ణ భక్త బృంధం ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.



## వార్త కథనానికి స్పందన

### తండాలో గుంతను పూడ్చిన అధికారులు

**వెంకటాపూర్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని గిరిజన తండాలో ప్రధాన రహదారిపైన ఉన్న లోతైన వెడల్పాటి గుంతను పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ స్పందించి పూడ్చి వేశారు. గత ఏడాది కాలంగా ఉన్న ఈ గుంతపై ప్రభాతవార్తలో ఆదివారం ప్రాణాంతకమైన గుంతను పూడ్చురా సారూ అని జిల్లా టాబ్లాయిడ్‌లో కథనం ప్రచురితమైంది. దీనితో స్పందించిన పంచాయతీ అధికారులు అందులో మట్టినింపి పూడ్చి వేశారు. సమస్యను పరిష్కరించేందుకు కృషి చేసిన అధికారులకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

*చొప్పదండి ప్రభాతవార్త:*



చొప్పదండి పట్టణంతోపాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాయంత్రం వేళ పలు సంఘాలు, యువత సంఘాల ఆద్వర్యంలో ప్రధాన కూడళిలలో ఉట్టి కొట్టే మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పలువురు కృష్ణుని వేషాదారణలో ఉట్టి కోడుతూ చూపరులను అకట్టుకున్నారు. మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామంలో మాజీ ఎంపిటిసి కట్టెకోల తార లక్ష్మణ్ ఆద్వర్యంలో ఉట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నిగ్రామాలలో వెడుకలను ఘనంగా నిర్వహించారు.

## హైడ్రా పేరుతో కక్షపూరితంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ సర్కార్


**చౌటుప్పల్, ఆగస్టు 26 ప్రభాతవార్త**



హైడ్రా పేరుతో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని, అందులో భాగంగానే జనగామ శాసన సభ్యులు పల్లా రాజేశ్వర్‌రెడ్డికి చెందిన అనురాగ్ విద్యా సంస్థలకు హైడ్రా నోటీసులు జారీ చేయడం కక్ష పూరిత చర్యలకు నిదర్శనమని బిఆర్ఎస్‌వై రాష్ట్ర నాయకులు ఉప్పు కృష్ణ అన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అన్ని రకాల అనుమతులు తీసుకుని అను రాగ్ విద్యా సంస్థల నిర్మాణం జరిగిందని, కేవలం ప్రతిపక్ష పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తూ రాజకీయంగా ఎదుర్కొలేక ఇలాంటి చౌకబారు కుట్రలకు పూనుకుంటుందన్నారు. తెలంగాణ సమాజం పూర్తిగా గమనిస్తుందని, కక్ష సాధింపు రాజకీయాలను మానుకోవాలన్నారు. హైడ్రా పేరుతో తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం హై డ్రామా చేస్తుందని, ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతకాక పనికిరాని కార్యక్రమాలను ముందుకెట్టుకొని ప్రజా పాలన పేరుతో రాష్ట్రంలో బ్లాక్ మేయిల్ పాలనకు సాగించడం సరికాదన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**చౌటుప్పల్, ఆగస్టు 26 ప్రభాతవార్త**



చౌటుప్పల్ పట్టణంలోని పలు ప్రైవేటు పాఠశాలల్లో శ్రీకృష్ణ అష్టమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారుల వేషధారణలతో ఉట్లు కొట్టే కార్యక్రమాలను నిర్వహించారు. మల్లి కార్జున స్కూల్, వివేకానంద కోచింగ్ సెంటర్‌లో నిర్వహించిన వేడుకల్లో చిన్నారులు గోపిక, చిన్ని కృష్ణుడి వేషధారణలో వేడుకలను నిర్వహించారు.

## తోటి విద్యార్థి కుటుంబానికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం

**బీబీనగర్, ఆగస్టు 26 ప్రభాతవార్త**



పూర్వ విద్యార్థులు తమ తోటి విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన తుమ్మల మయూరి ఇటీవల అనారోగ్యంతో మరణించింది. ఆమెకి ఇద్దరు ఆడ పిల్లలు నీరజ, అన్వికలు కలరు. మయూరి కుటుంబ సభ్యులు 2003-2004 సం.రం పూర్వ విద్యార్థులు అందరు కలిసి వారిని పరామర్శించి తమ వంతు సహాయంగా రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని పోస్టు ఆఫీస్‌లో ఫిక్స్డ్ డిపాజిట్ చేసి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాధవి, శిరీష తదితరులున్నారు.

## విషజ్వరాలపై విద్యాశాఖ చర్యలు తీసుకోవాలి

**చొప్పదండి ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా విషజ్వరాలు విజృంభిస్తున్నాయని వైద్య శాఖ తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని ఏఐఎఫ్‌బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ జిల్లా కలెక్టర్‌ను జిల్లా వైద్యాధికారిని కోరారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కరీంనగర్ జిల్లాలో విషజ్వరాలు మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్‌గున్యా, తదితర అనారోగ్య సమస్యలు విజృంభిస్తున్నాయని అవసరమైన అనుభవం కలిగిన వైద్యులను అందుబాటులో ఉంచాలని కోరారు. ప్రైవేటు హస్పిటళ్ల రోగుల నుండి ఇష్టానుసారంగా డబ్బులు దండుకుంటున్నారని ఆరోపించారు. ఇటీవల కురిసిన బారీ వర్షాల వల్ల విషజ్వరాల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుందని అన్నారు. ఇంటింటికి వైద్య సిబ్బంది వెళ్లి పరీక్షలను నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ వైద్యులు అందుబాటులో ఉండి వైద్య సేవలను అందించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.

## నేడు జిల్లాకు జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యుల రాక

**బీబీనగర్, ఆగస్టు 26 ప్రభాతవార్త**

జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ ఈ నెల 27న యాదాద్రి భువనగిరి జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి నాగిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు బీబీనగర్‌లోని ఎయిమ్స్ ఉద్యోగులతో, 11 గంటలకు ఎయిమ్స్ మేనేజ్‌మెంట్‌తో సమావేశమవుతారు. మధ్యాహ్నం 2 గంటలకు బస్వాపూర్ రిజర్వాయర్ ప్రాజెక్టు సందర్శిస్తారు. సాయంత్రం 3 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులతో సమావేశమవుతారని ఆయన తెలిపారు.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**కట్టంగూర్,ఆగస్టు 26, ప్రభాతవార్త**



శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని సోమవారం మండల కేంద్రం లోని శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవస్థానం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించి ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు యాదవులు,యువత ఉత్సాహంగా పాల్గొని ఉట్లు కొట్టారు. ఈకార్యక్రమంలో ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు రెడ్డిపల్లి మనోహర్,కోమటి భాస్కర్, మీలా వేణు, ఒరుగంటి రమేష్, రెడ్డిపల్లి సైదులు,ముక్కాముల శేఖర్‌యాదవ్, గట్టిగొర్ల సత్తయ్య,సుంకరబోయిన గంగాధర్,సుంకరబోయిన శ్రీను, ముక్కాముల అశోక్,ముక్కాముల శ్రీను, ముక్కాముల యాదయ్య, ముక్కాముల అంజయ్య,సుంకరబోయిన సాయికుమార్, గట్టిగొర్ల గంగరాజు, గట్టిగొర్ల సురేష్, ముక్కాముల మధు, ముక్కాముల శివ,సుంకరబోయిన మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**ఏటూర్‌నాగారం, ఆగస్టు 26, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామివారి ఆలయంలో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు యల్లాప్రగడ నాగేశ్వరరావు శర్మ ఆధ్వర్యంలో రాధాకృష్ణులకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు హరే రామ హరే కృష్ణ .. అనే నామ స్మరణలతో భజనే నందగోపాల అంటూ భజనలు, నృత్యాలు చేశారు. చిన్నారులు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణలతో అలరించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమంలో చిన్నారులు, యువకులు, కమిటీ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని ఉట్టి కొట్టి పలు బహుమహుతులు అందుకున్నారు. సాయంత్రం రాధా కృష్ణులను పూర వీధుల గుండా ఊరేగించారు. ఈసందర్భంగా మహిళలు చిన్ని కృష్ణ చేరె నిన్ను కొలుతూ అంటూ మంగళహారతులు ఇచ్చి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కత్తెర శ్రీనివాస్, దీన బాంధవ స్వామి, అలువాల శ్రీనివాస్, పెండ్యాల సంతోష్, బాలినె ప్రసాద్, ఇర్సవడ్ల రాంమ్మూర్తి, సోమయ్య, నాగేశ్వరరావు, వైకుంఠం, కందకట్ల రమేష్, శ్రీ కృష్ణ భక్త బృంధం ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ బ్యాంక్‌లో అగ్నిప్రమాదం.. రెండు లక్షల అస్తినష్టం

**మిర్యాలగూడ, అగస్టు 26 ప్రభాతవార్త**



మిర్యాలగూడ మండలం అవంతీపురం మార్కెట్‌యార్డులోని ఎస్‌బిఐ బ్యాక్‌లో సోమవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో దాదాపు రూ. 2లక్షల మేర అస్తి నష్టం వాటిల్లి ఉండవచ్చని బ్యాంక్ సిబ్బంది అంచనా వేస్తున్నారు. బ్యాంక్ నుండి పొగలు రావడాన్ని గుర్తించిన మార్కెట్ సిబ్బంది వెంటనే ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించడంతో హుటాహుటినబ్యాంక్ వద్దకు చేరి ఫైర్ ఇంజన్ సాయంతో మంటలను అదుపు చేసినట్లు అగ్నిమాపక అధికారి యాదగిరి తెలిపారు. కాగా ఇటీవల బ్యాంక్‌ను మిర్యాలగూడ పట్టణంలోకి మార్చేందుకు బ్యాంక్ ఉన్నతాధికారులు నిర్ణయించారు. తమకు అందుబాటులో లేకుండా బ్యాంక్ వెళ్లుతుండడంపై సమీప గ్రామాల ప్రజలు వారం రోజుల క్రితం బ్యాంక్‌ను మార్చొద్దంటూ నిరసన తెలిపారు. ఈ నేపధ్యంలో సోమవారం బ్యాంక్‌లో అగ్నిప్రమాదం జరిగడంపై చర్చనీయాంశంగా మారింది.

## న్యూస్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**నల్లగొండ 26 ప్రభాతవార్త**



నల్గొండ పట్టణంలోని యాటకన్నారెడ్డి కాలనీలోని న్యూస్ పాఠశాలలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలను పాఠశాల ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గాంధీ గ్లోబల్, గాంధీ ప్రతిష్టాన్ సెక్రటరీ యానాల ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని పాఠశాల చైర్మెన్ గంట్ల అనంతరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా యానాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదా యాలు తెలుస్తాయని చెప్పారు. పాఠశాల చైర్మెన్ గంట్ల అనంతరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మన సంస్కృతిని నేర్చుకోని భావి తరాలకు అందించాలని తెలిపారు. నేడు ప్రపంచ దేశాలు మన సంస్కృతిని ఆచరిస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ధరించిన కృష్ణుని మరియు గోపిక వేషధారణలు అందరిని ఆకట్టుకున్నాయి. చిన్నా రుల నృత్యాలు అందరిని అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ గంట్ల పద్మ, ప్రిన్సిపల్ అలుగుబెల్లి తిరుమల్‌రెడ్డి, కిడ్స్ ప్లేమేట్ ప్రిన్సిపల్ అలుగుబెల్లి స్పందన, ఉపాధ్యాయులు కవిత, మాధవి, బిందు, వనజ, పర్వత్‌రెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందన

### తండాలో గుంతను పూడ్చిన అధికారులు

**వెంకటాపూర్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని గిరిజన తండాలో ప్రధాన రహదారిపైన ఉన్న లోతైన వెడల్పాటి గుంతను పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ స్పందించి పూడ్చి వేశారు. గత ఏడాది కాలంగా ఉన్న ఈ గుంతపై ప్రభాతవార్తలో ఆదివారం ప్రాణాంతకమైన గుంతను పూడ్చరా సారూ అని జిల్లా టాబ్లాయిడ్‌లో కథనం ప్రచురితమైంది. దీనితో స్పందించిన పంచాయతీ అధికారులు అందులో మట్టినింపి పూడ్చి వేశారు. సమస్యను పరిష్కరించేందుకు కృషి చేసిన అధికారులకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# కోదండరామ్‌కు విద్యాశాఖ మంత్రి పదవి ఇవ్వాలి



**ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త :**
ఎమ్మెల్సీ కోదండరామ్‌కు ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి పదవిని ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు కేయూ రిటైర్డ్ ఉద్యోగ సంఘం బాధ్యులు తెలిపారు. సోమవారం కేయూ గెస్ట్‌హౌస్‌లో (కుర్తా) కాకతీయ యూనివర్శిటీ రిటైర్డ్ టీచర్స్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో సభ్యులు మాట్లాడుతూ ప్రొ.కోదండరామ్‌కు ఎమ్మెల్సీ పదవి అప్పగించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేశారు. అలాగే కోదండరామ్‌కు విద్యాశాఖ మంత్రి పదవి ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ ఏకగ్రీవ తీర్మాణాన్ని ఆమోదింపచేశారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నత విద్యను నిర్లక్ష్యం చేయడమే కాకుండా వేలకొద్ది అధ్యాపకుల ఖాళీలను నింపకుండా విద్యాబోధనకు, హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు కావాల్సిన నిధులు సమకూర్చకుండా ఉన్నత విద్యను, విశ్వవిద్యాలయాలను ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేసిందన్నారు. ఈ పరిస్థితుల్లో ఉన్నత విద్యారంగ సమస్యలు పరిష్కరించి విద్యావ్యవస్థను బలోపేతం చేయడానికి విధాన నిర్ణయ ప్రక్రియలో ప్రొ.కోదండరామ్‌కు చురుకైన పాత్ర కల్పించాలని అందుకోసం ఆయనకు విద్యాశాఖ మంత్రి పదవి ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలియచేశారు. ప్రొ.కోదండరామ్ విద్యావ్యవస్థలో అపార అనుభవం ఉండడం వలన సమస్యలపై పూర్తి అవగాహన ఉండడం చేత ఇటు అధ్యాపకులకు, విద్యార్థులకు, మేధావులకు అటు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ విద్యాభివృద్ధికి తగిన కృషి చేయగలుగుతారని ఆశిస్తున్నట్లు వారు తెలిపారు. సమావేశంలో కుర్తా కార్యవర్గ అధ్యక్షులు ఎ.సదానందం, ఉపాధ్యక్షులు ఎర్రగట్టు స్వామి, జనరల్ సెక్రటరీ వి.రవీందర్, జాయింట్‌సెక్రటరీ వి.క్రిష్ణారెడ్డి, కోశాధికారి జి.వీరన్న, సభ్యులు కె.సుధాకర్, సమ్మయ్య పాల్గొన్నారు.

# మామకు తలకొరివి పెట్టిన కోడలు



**కేసముద్రం, ఆగస్టు 26, ప్రభాతవార్త**
తల కొరివి పెట్టడానికి కొడుకులు, కూతుళ్లు లేకపోవడంతో మామ మరణిస్తే ఆయన అంత్యక్రియల్లో కోడలే తలకొరివి పెట్టిన సంఘటన మండలంలోని కాట్రపల్లి గ్రామంలో సోమవారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. కాట్రపల్లి గ్రామానికి చెందిన యాటగాని వెంకటయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో భాధపడుతూ సోమవారం మృతి చెందాడు. ఆయన ఇద్దరు కొడుకులు కూడా అకాల మరణం చెందగా వెంకటయ్య అంత్యక్రియల కార్యక్రమంలో తలకొరివి పెట్టేందుకు ఎవరు లేకపోవడంతో ఆయన కోడలే ఈ క్రతువు నిర్వహించేందుకు ముందుకొచ్చి అంత్యక్రియలు పూర్తి చేసింది. ఇదిలా ఉండగా వీరయ్య అంతిమయాత్రలో అదే గ్రామానికి చెందిన టిపిసిసి మాజీ సభ్యుడు గుగులోతు దస్రునాయక్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎదరబోయిన సూరయ్య పాల్గొని తమ సంతాపాన్ని తెలిపారు.

# ఓరుగల్లులో ఘనంగా కృష్ణష్టమి వేడుకలు

## చిన్ని కృష్ణుని గోపికల వేశాదారణలతో హల్‌చల్ చేసిన చిన్నారులు

**హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త**
కృష్ణాష్టమి సందర్భంగా ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో వేడుకలు ఘనంగా జరిగాయి. నగరంలోని వాడవాడన పలు కళాశాల, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు చిన్నికృష్ణుడి గోపికల వేశాదారణలు పలువురిని అలరించాయి. కృష్ణాష్టమి సందర్భంగా దేవాలయాలు కిటకిటలాడగా కొన్ని స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యంగా ఉట్టికొట్టడం లాంటి కార్యక్రమాలు, చావడీలలో గ్రామాల్లోని కూడళ్లలో యువకులు ఏర్పాటు చేసి ఉట్టి కొట్టే పండుగను ఘనంగా జరిపారు. నగరంలోనే కాకుండా వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు వేశాదారణలతో చిన్నారులు పలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం విషేశం.

**మల్లికాంబ మనోవికాస కేంద్రంలో....**
బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ మల్లికాంబ మనోవికాస కంఏద్రంలోని చిన్నారులతో కలిసి కృష్ణజన్మాష్టమి వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఎన్ని అవాంతరాలు వచ్చినా, కష్టసుఖాలను సమభావంతో స్వీకరిస్తూ అమూల్యమైన ఈ జీవితాన్ని పండుగగా మలుచుకోవాలనే సందేశాన్ని శ్రీకృష్ణపరమాత్మని జీవితం మనకు అందిస్తుందని తెలిపారు. ద్వాపర యుగంలో జన్మించిన శ్రీకృష్ణుని మహోన్నత వ్యక్తిత్వ, జీవన విధానం నాటికలియుగంలోనూ మనకు గొప్ప ప్రేరణనిస్తాయని తెలిపారు. శ్రీకృష్ణుడు ప్రవచించిన గీత కేవలం ఆధ్యాత్మిక బోధనలను మాత్రమే పరిమితం కాదనీ, అదొక విజ్ఞాన బాండాగారమని పేర్కొన్నారు.అనంతరం కృష్ణుని గోపికల వేషదరలో అలరించిన చిన్నారులను ఎంపీ.డా.కడియం కావ్య మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ డీ.శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ పద్మ తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో....**
బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు మాజీ చీఫ్‌విప్, బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కులమతాలు, ప్రాంతాలకు అతీతంగా ప్రపంచ వ్యాప్తంగా శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకొటున్నారని అన్నారు. సర్వమానవాళికి భగవద్గీత సారాంశం ఒక స్పూర్తిదాయకంగా నిలుస్తోందని అన్నారు. శ్రీకృష్ణుడు సత్యమార్గాన నడిచారని, ధర్మవైపు నిలిచారని తెలిపారు. సర్వమానవాళి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బొంగు అశోక్‌యాదవ్, సంకు నర్సింగ్, పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, నాయకులు జోరిక రమేష్, కోటేశ్వర్‌రావు, ఖలీల్, జానకిరాములు, రవీందర్‌రావు, ప్రభాకర్, వేణు, సంపత్, శ్రీధర్, రఘు, రామ్మూర్తి, వెంకన్న, శరత్, ప్రశాంత్, వీరు, శ్రీకాంత్‌చారి, రాకేష్‌యాదవ్, ప్రణయ్, కుమారస్వామి, రాజశేఖర్, ప్రవీణ్, పావణి, దేవమ్మ, చిన్నారులు పాల్గొన్నారు.

**ఎస్ఎంఆర్ హైస్కూల్‌లో....**
హనుమకొండ నక్కలగుట్టలో ఎస్ఎంఆర్ హైస్కూల్లో సోమవారం ఉదయం శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు శ్రీకృష్ణుడు బలరాముడు గోపికల వేషదారణలో అందంగా పాఠశాలకు వచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణుగు గోపికలతో కలిసి నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమం పాఠశాలలో యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంఆర్ హైస్కల్ డైరెక్టర్ మీనా, ముక్తేశ్వర్, ప్రిన్సిపాల్ జయ, టీచర్స్ అనిత, సాగరిక, సుజాత, శ్రీదేవి, రోజా, సుహాసిని, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని....**
హనుమకొండ 61వ డివిజన్ ఫాతిమానగర్(నాన్యతండా)లో నిర్వహించిన శ్రీకృష్ణష్టమి వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి భగవాన్ శ్రీకృష్ణ పరమాత్ముడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేడుకల్లో మొదట ఉట్టికొట్టి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీకృష్ణజన్మాష్టమి అనగానే ప్రతి ఇంట్లో గోపికమ్మలు, చిన్ని కృష్ణులు వేశాదారణతో తల్లిదండ్రులు ఎంతో సంబరపడుతారని అన్నారు. హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను పాటించాలని గుర్తు చేశారు. భగవాన్ శ్రీకృష్ణ పరమాత్మ భగద్గీతలో చెప్పిన ప్రతి అంశాన్ని ఆచరణలో నడుపుతూ రాభోయే తరానికి స్పూర్తిదాయకంగా ఉండాలని కోరారు. శ్రీకృష్ణుడి చల్లని చూపు ప్రజలందరికీ ఉండాలని, రాష్ట్ర ప్రజలందరికి కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు, యువకులు పాల్గొన్నారు.









# జమలాపురం గ్రామంలో రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**పర్వతగిరి, ఆగస్టు 26, ప్రభాతవార్త**
మండలంలోని జమలాపురం గ్రామంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సిడిఎఫ్ నిధుల ద్వారా మంజూరైన సీసీ రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో హరిజన, గిరిజన గూడల్లో అభివృద్ధి సంక్షేమ పథకాలు ముందువరుసలో ఉన్నాయన్నారు. అన్ని సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కానంరగెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిల్‌రావు, శ్రీనివాస్‌నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జున్ను కనకయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్, మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ అలీ, సోమవారం మాజీ సర్పంచ్ రేణుక నాగయ్య, బండి సాయిలు, బాల మల్లేశం, కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# 163వ జాతీయ రహదారిపై లారీ బోల్తా

**గోవిందరావుపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త :**
163వ జాతీయ రహదారిపై గోవిందరావుపేట మండలంలోని పసర గుండ్లవాగు సమీప ప్రాంతంలో సోమవారం ఇసుక టిప్పర్ లారీ వెనుక కుడి ఎడమ టైర్లు పేలడంతో టిప్పర్ ఇసుక లారీ అదుపుతప్పి బోల్తా పడింది. కుడివైపుకు ఉన్న అడవి సర్వీస్ రోడ్లకి దూసుకొచ్చి బోల్తా పడింది. ఘటనలో లారీ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఈ సమయంలో ఎదురుగా ఎలాంటి వాహనాలు రాకపోవడంతో పెద్దప్రమాదం తప్పిందని పసర గ్రామ స్థానికులు అన్నారు.



# నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్

**అభినందించిన ఇన్స్‌పెక్టర్ మచ్చ శివకుమార్**

**పోచమ్మ మైదాన్ కార్పోరేషన్, ప్రభాతవార్త :**
వరంగల్ నగరంలోని కాశిబుగ్గకు చెందిన కందిరాల కిరణ్ సోమవారం తన ఆటోలో కాశిబుగ్గ శివాలయం వద్ద ఓ మహిళ ఆమె కుటుంబ సభ్యులతో తన ఆటోలో ఎక్కి హనుమకొండ పెట్రోల్ బంక్ దగ్గర దిగినట్టు తెలిపారు. దిగే సమయంలో హుటాహుటిన ఆ మహిళ ఆటోలో తన బ్యాగును మరిచిపోయింది. అది గమనించిన ఆటో డ్రైవర్ కిరణ్ వెంటనే ఆ బ్యాగులు ఇంతె జార్గంజ్ పోలీస్ స్టేషన్‌లో అప్పజెప్పారు.

పోలీసులు బ్యాగును తనిఖీ చేయగా అట్టి మహిళలకు సంబంధించిన సుమారు మూడు తులాల బంగారు ఆభరణాలు మూడు జతల చెవి కమ్మలతో పాటు 17,500 నగదు ఉన్నవి. పోగొట్టుకున్న బ్యాగు





కొరకు సదరు మహిళ ఇంతవరకు పోలీస్ స్టేషన్‌కు రాలేదని వారిని గుర్తించి వస్తువులను వారికి అప్పగిస్తామని ఈ సందర్భంగా సిఐ మచ్చ శివకుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. తన నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్ కిరణ్‌ను ఇన్స్‌పెక్టర్ మచ్చ శివకుమార్ ఎస్సై వెంకన్న నాయక్ అభినందించారు.




# యెలుగం శ్రీనివాస్ మృతికి పలువురి సంతాపం

**శోకసంద్రంలో వరంగల్ నగర ప్రజలు**

**అంతిమ యాత్రలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు ఆత్మీయులు**





**పోచమ్మ మైదాన్ కార్పోరేషన్, ప్రభాతవార్త :**
పేదల ఆశాకిరణం ఆధ్యాత్మికవేత్త ప్రజాసేవకు అర్థం చెప్పిన గొప్ప మహనీయుడు గతంలో కాంగ్రెస్‌పార్టీ 28వ డివిజన్ కొత్తవాడ నుండి కార్పొరేటర్‌గా గెలుపొంది ఆయన డివిజన్‌కే పరిమితం కాకుండా కూడా డైరక్టర్‌గా వరంగల్ నగర ప్రజలకు నిస్వార్థ సేవలను అందించడమే కాకుండా దాదాపు 30 సంవత్సరాలుగా తన డివిజన్ ప్రజలకు అండగా నిలిచి వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ప్రజల మన్ననలను పొంది గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిబద్ధత కలిగిన ప్రజా సేవకుడిగా నిలిచి రాజకీయ చదరంగంలో మంత్రుల నుండి ఎమ్మెల్యేల వరకు ఎన్నో ప్రశంసలు అందుకున్న యెలుగం శ్రీనన్నన ఇక అందరికీ సెలవు అంటు ఆదివారం రాత్రి 11.30 కు గుండెపోటుతో అకాల మరణం చెందారు. ఆయన మరణ వార్తతో సొంత డివిజన్ ప్రజలతో పాటు ఎమ్మెల్సీ, మేయర్, మాజీ ఎమ్మెల్యే, మాజీ మేయర్, నేతలు, శ్రేయోభిలాషులు ఆత్మీయులు, మున్సిపల్ కార్మికులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు శోక సంద్రంలో



మునిగిపోయారు. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రజల నుండి ప్రజాప్రతినిధుల వరకు వారి నివాసానికి పెద్ద ఎత్తున తరలి వెళ్లి ఆయన పార్థీవ దేహానికి పూలమాలలు వేసి చేతులెత్తి నమస్కరించి గుండె నిండా దు:ఖంతో ఆయనకు ఘన నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. సోమవారం చిట్ట చివరి అంతిమయాత్రలో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, ప్రజా ప్రతినిధులతో పాటు స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు ముఖ్య నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని చివరి వీడ్కోలు పలికారు.


**నివాళులర్పించిన ప్రముఖ పాత్రికేయులు :**

వరంగల్ తూర్పు తెలుగు దినపత్రికల సంఘం కన్వీనర్ అలువాల సదాశివుడు, కో కన్వీనర్ ఈద శ్రీనాథ్‌తోపాటు పలువురు ప్రముఖ పాత్రికేయులు, సీనియర్ జర్నలిస్టులు యెలుగం శ్రీనన్న నివాసానికి వెళ్లి ఆయన పార్థీవ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# నగరంలో అంగరంగ వైభవంగా శ్రీకృష్ణామి వేడుకలు

**అలరించిన శ్రీకృష్ణుని వేషధారణలు**

**పోచమ్మ మైదాన్ కార్పోరేషన్, ప్రభాతవార్త :**
గ్రేటర్ వరంగల్ నగరంలో శ్రీకృష్ణాష్టమి పురస్కరించుకొని పలు ప్రైవేటు పాఠశాలలు వివిధ డివిజన్లలో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ఉట్టి కొట్టె కార్యక్రమాలు ఆధ్యంతం భక్తులతోపాటు అందరినీ అలరించాయి. ముఖ్యంగా నగరంలోని సత్యం, గోమతి క్రిష్ణవేణి స్కూళ్లలలో నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకలలో చిన్నారులు శ్రీకృష్ణుని వేషధారణలో కనువిందు





చేశారు. వరంగల్ నగరం చౌరస్తా సమిపంలో ప్రముఖ ప్రసిద్ధిగాంచిన గీతా భవన్‌లో అర్చకులు వేద పండితులు నిర్వాహకుల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరంలాగే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భక్తులు, కమిటీ నిర్వాహకులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బల్దియాలో ప్రమోషన్ల పేరుతో వసూళ్ల ఆరోపణలు

**ప్రచార మాధ్యమాలలో చక్కర్లు కొడుతున్న బదిలీల బాగోతం**

**బల్దియా, ఆగస్టు 26, ప్రభాతవార్త :**
ఇటీవల గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థలో ఉద్యోగుల బదిలీలు జరిగాయి. బదిలీల్లో భాగంగా ప్రమోషన్లు ఇప్పిస్తానని స్థాన చలనం కాకుండా చూస్తానని ఉద్యోగుల వద్ద పెద్ద మొత్తంలో డబ్బులు వసూళ్లు చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జీడబ్ల్యూఎంసికి చెందిన ఓ ఉన్నతాధికారి ప్రమోషన్ల పేరుతో పెద్ద ఎత్తున ఉద్యోగుల నుండి డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత ప్రమోషన్ల విషయంలో న్యాయం జరగని బాధిత ఉద్యోగులు ఆ ఉన్నతస్థాయి అధికారిని ప్రశ్నించగా వారిని పరోక్షంగా ఇబ్బందులకు గురిచేస్తున్నట్టు కొంత మంది ఉద్యోగులు నోరు విప్పలేక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమోషన్ల గురించి ప్రస్తావిస్తే ఉద్యోగులను ప్రమోషన్లు వచ్చినప్పుడే తీసుకోవాలని బెదిరిస్తున్నట్టు సమాచారం. ఈవిషయాన్ని ఇతరుల దృష్టికి తీసుకెళితె భవిష్యత్తులో రావాల్సిన ప్రమోషన్లు రాకుండా చేస్తానని బాధిత ఉద్యోగులను సదరు ఉన్నతాధికారి హెచ్చరిస్తున్నట్టు కూడా తెలుస్తుంది. తన సమస్యను ఎవరికి చెప్పుకోవాలో తెలియక తమలో తాముకుంగిపోతున్నట్లు బాధితులు వాపోతున్నారు. ప్రస్తుత పరిస్థితిలో తమ బతుకు ముందు నుయ్యి వెనుక గొయ్యిగా మారిందని వాపోతున్నారు.




# కాంగ్రెస్ నాయకుల ఆర్థిక సహాయం



**చెన్నారావుపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త**
మండలంలోని లింగాపురం గ్రామంలో బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సహాయం అందించారు. గ్రామానికి చెందిన పసునూటి భాగ్య అనారోగ్యంతో మరణించగా లింగాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె కుమార్తె పసునూటి కావ్యకి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి, మండల కానంరగెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, లింగాపురం మాజీ సర్పంచ్ తప్పెట రమేష్, మాజీ ఎంపిటిసి అజ్మీర నంద్యానాయక్, తప్పెట సూరయ్య, తప్పెట స్వామి, ఎన్ఎంసి మాజీ చైర్మన్ తాళ్లపల్లి స్వామి, ముందిగొండ చంద్రమౌళి, నమిండ్ల యాకయ్య, రాజబోయిన ఐలయ్య, తల్లెబోయిన యకయ్య, తలెబోయిన కుమారస్వామి, నమిండ్ల బాబు, నమిండ్ల నర్సయ్య, పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

**తొర్రూరు,ఆగస్టు 26,ప్రభాతవార్త**
పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి ఉపాధ్యాయ,ఉద్యోగులకు మేలు చేకూర్చాలని టీఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎ.మురళీకృష్ణ అన్నారు.సోమవారం డివిజన్ కేంద్రంలో టీఎస్‌యుటీఎఫ్ మండల కమిటి అధ్యక్షుడు కె.నాగమల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఎస్ స్థానం లో ఏకీకృత పెన్షన్ పేరిట కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కొత్త పెన్షన్ విధానం ప్రస్తుత సిపిఎస్ విధానానికి వ్యతిరేకమని దానిని అగీకరించేది లేదని స్పష్ట చేశారు.25 సంవత్సరాల సర్వీసు మూర్తి చేసిన ఉద్యోగులకు 50 శాతం పెన్షన్ గ్యారంటీ చేస్తున్నట్లు సర్వీసులో మరణించిన ఉద్యోగుల కటుంబాలకు 60 శాతం ఫ్యామిలి పెన్షన్ ఇస్తామని ప్రకటించినప్పటికి చందతో కూడిన పెన్షన్ పథకాన్ని రద్దు చేసే విషయం ప్రస్తావించకపోవడ ఐచ్చికం అని పేర్కొనడం లో అసలు మోసం ఉందన్నారు.




ఇవేవి కాకుండా ఒక్క రూపాయి చందా చెల్లించకుండానే సరీ వ్రసును బట్టి 50 శాతం పెన్షన్ ఇచ్చే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.పెన్షన్‌లో మార్పులు చేశామని ప్రకటించినప్పటికి తిరిగి ఉద్యోగుల నుండి 10 శాతం కాకుండా 18.5 శాతం వరకు చందా వసూలు చేసే విధానాన్ని తెచ్చే ఆలోచనలో ఉన్నారన్నారు. ఇలాంటి విధానాలకు మూలమైన పిఎఫ్ఆర్డీయే చట్టం రద్దు అయేవరకు పోరాటాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బి.బిక్షపతి, మండల ప్రధాన కార్యదర్శి రఫీ,నాయకులు బంధు నారాయణ,యాకూబ్ రాములు,రంజిత్,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**తరిగొప్పుల, ఆగస్టు 26 ప్రభాతవార్త :**
శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకుని మండలకేంద్రంలోని శ్రీకృష్ణ గీతామందిరం నుంచి శ్రీకృష్ణుడి శోభయాత్రను సోమవారం భక్త కమిటీ వారు ఘనంగా నిర్వహించారు. మండలంలోని అక్కరాజుపల్లి గ్రామ ఏకోపాధ్యాయ పాఠశాల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు శ్రీకృష్ణుడి, గోపికల వేషధారణలో అందరిని అలరించారు. కార్యక్రమంలో ఏకోపాధ్యాయ పాఠశాల నిర్వాహకురాలు తేరాల స్వరూప, కొండ్ర రజిత, హనుమాన్, దేవాలయ వ్యవస్థాపకులు రామనాథం, రెయిన్‌బో యూత్ అధ్యక్షుడు అంకం రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ సభ్యత్వంలో ప్రతీ నాయకుడు భాగస్వామ్యం కావాలి

## -మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

*జనగామ టౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త :*



రాష్ట్రంలో బీజేపీ సభ్యత్వంలో ప్రతీ నాయకుడు భాగస్వామ్యమై టార్గెట్‌ను పూర్తిచేయాలని మాజీ ఎమ్మెల్యే, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని జూబ్లీగార్డెన్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో సెప్టెంబరు 1నుంచి దేశవ్యాప్తంగా బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా సోమవారం సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశాలలో అతిపెద్ద దేశం భారతదేశం అని, అందులో బీజేపీ ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీ అన్నారు. బీజేపీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ప్రతీ ఆరుసంవత్సరాలకు జరిగే సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సెప్టెంబరు 1వ తేదీన ప్రారంభమయ్యే సభ్యత్వ నమోదులో భాగంగా ప్రతీ బూత్‌లో ప్రతీ కార్యకర్త 200సభ్యత్వాన్ని నమోదు చేయాలని, రాష్ట్ర మొత్తంలో 50లక్షల సభ్యత్వాన్ని టార్గెట్‌గా నిర్ణయించుకున్నారని, ప్రతీ నాయకుడు ఇందులో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదులో ప్రతీ వర్గాన్ని దళిత గిరిజన మైనార్టీ, రైతులు, నిరుద్యోగులు, యువత ఇలా ప్రతీ ఒక్క వర్గాన్ని చేర్చాలని తెలిపారు. బీజేపీ పార్టీ గతంలోనే సభ్యత్వ నమోదులో ప్రపంచంలోనే అత్యధిక పార్టీ సభ్యత్వం కలిగిన పార్టీగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం సాధించుకుందని, ఈసారి మరింత సభ్యత్వాన్ని పెంచి ప్రతీ వర్గానికి చేరువై సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. రాబోయే కాలంలో బీజేపీ పార్టీ అధికారంలోకి వస్తుందనే విశ్వాసంతో పనిచేయాలని ఈసందర్భంగా కార్యకర్తలను కోరారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యులు కేవీఎల్ఎన్.రెడ్డి, ఉడుగుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి శోభనబోయిన శివరాజ్‌యాదవ్, భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ కొంతం శ్రీనివాస్, బీజేపీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఏఈవో రైతులకు అందించిన సేవలు మరువలేనివి

*పాలకుర్తి, ఆగస్టు 26 ప్రభాతవార్త :*



మండలంలోని ఈరవెన్ను గ్రామంలో గత ఎనిమిదేళ్లుగా ఏఈవో శ్రావణి రైతులకు చేసిన సేవలు మరువలేనివని ఈరవెన్ను కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బిర్రు సోమేశ్వర్ పేర్కొన్నారు. ఏఈఓ శ్రావణి బదిలీపై తాటికొండకు వెళ్లిన సందర్భంగా ఈరవెన్ను రైతువేదికలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సోమేశ్వర్ మాట్లాడుతూ శ్రావణి రైతులకు నిత్యం అందుబాటులో ఉండేదని తెలిపారు. సమయాభావం అంకితభావంతో విధులు నిర్వర్తించారని గుర్తుచేశారు. జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే నూతనంగా ఏఈఓగా బాధ్యతలు స్వీకరించిన దీపక్‌ను ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి సత్తిరెడ్డి, నియోజక వర్గ యూత్ ఉపాధ్యక్షుడు గోనె మహేందర్‌రెడ్డి, నాయకులు ఏదునూరి మదర్, అనంతుల వెంకటేశ్వర్లు, అనుముల రమేష్; పొన్నాల రవి, తుడుసు మల్లేశ్, ఎల్లస్వామి, ఇస్తారి, పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

*దేవరుప్పుల, ఆగస్టు 26 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలకేంద్రంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పిల్లలను గోపికల రూపంలో, శ్రీకృష్ణుడి వేషధారణలతో ముస్తాబు చేసి కృష్ణుడు చెట్టు ఎక్కించి గోపికలు ఆటపట్టించినట్లుగా పాటలు, ఆటలతో అలరింప చేశారు. అంగన్‌వాడీ టీచర్ గొడిశాల శోభా రాణి, ఆయమ్మ యాదమ్మ, పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

*జనగామ టౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాలోని మండలాల్లోని ఆయా గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జనగామ పట్టణంలోని సత్రం కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలు కృష్ణుడిగా, గోపికమ్మల వేషధారణలతో కృష్ణాష్టమి వేడుకలతో ఆయా గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పండుగ వాతావరణం నెలకొంది. అంగన్‌వాడీ కేంద్రాలకు హాజరైన చిన్నారులను చిన్నికృష్ణుడిగా, గోపికల వేషధారణలో అందంగా ముస్తాబు చేసి అలంకరించారు. అదేవిధంగా చిన్నికృష్ణుడి వేషధారణలో ఉన్న చిన్నారులతో ఉట్టికొట్టే కార్యక్రమాలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈసందర్భంగా చిన్నారులకు అటుకులు, కొబ్బరి చేగోడిలు, లడ్డూలను పంపిణీచేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్ బి.పూర్ణిమ, వేముల స్వర్ణలత, సింగారపు రజిత, ఆయాలు చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

*జనగామ టౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త :*



జనగామ జిల్లావ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకల సందర్భంగా పలు ఆలయాలలో శ్రీకృష్ణుడికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అదేవిధంగా జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో చిన్నారులను శ్రీకృష్ణుడు, గోపికమ్మ వేషధారణలతో ప్రత్యేకంగా అలంకరించి ఉట్టికొట్టే కార్యక్రమాలను నిర్వహించారు. జిల్లాలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలు కృష్ణుడిగా, గోపికమ్మల వేషధారణలతో కృష్ణాష్టమి వేడుకలతో ఆయా గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈసందర్భంగా చిన్నారులకు బహుమతులను కూడా అందచేశారు. తరిగొప్పుల మండలకేంద్రంలోని శ్రీకృష్ణ గీతామందిరం నుంచి శ్రీకృష్ణుడి శోభయాత్రను సోమవారం భక్త కమిటీ వారు ఘనంగా నిర్వహించారు. మండలంలోని అక్కరాజుపల్లి గ్రామ ఏకోపాధ్యాయ పాఠశాల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

**– జనగామ గీతాశ్రమంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు..:**

జిల్లాకేంద్రంలోని గీతాశ్రమంలో సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా దేవాలయ అధ్యక్షులు కొడిపాక ప్రభాకర్ సమోంలో ఆలయ పూజారి ప్రత్యేకపూజలు నర్విహించగా అనంతరం ఓంసాయి గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుంచి వందమంది విద్యార్థులు శ్రీకృష్ణ, గోపికా వేషధారణలతో పాల్గొని భగవద్గీత శ్లోకాల పఠనం చేశారు. మైత్రేఈ నృతయ అకాడమీ సుకేష్ మాస్టర్ ఆధ్వర్యంలో విద్యార్థలు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్య ప్రదర్శన ఎంతో కన్నుల పండువగా నిర్వహించారు. రవికాంత్ వ్యాఖ్యనం చేయగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్తులకు బహుమతి ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు బాలరాజు, నాగరాజు, దశరథం, రామకృష్ణ పాల్గొన్నారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల, లింగాలఘణపురం

## ఫాసిస్ట్ శక్తుల ప్రమాదాన్ని అడ్డుకోవాలి

*పాలకుర్తి, ఆగస్టు 26 ప్రభాతవార్త :*




తెలంగాణలో ఫాసిస్ట్ శక్తుల ప్రమాదాన్ని అడ్డుకోవాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ కేంద్ర కమిటీ సభ్యులు నైనాలశెట్టి మూర్తి అన్నారు. దేశాయిపేటలోని కమ్యునిటీ హాల్‌లో రాష్ట్ర కమిటీ సభ్యులు రొయ్యల రాజు అధ్యక్షతన సోమవారం జరిగిన పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా మూర్తి పాల్గొని మాట్లాడారు. సమిషిట పోరాటాలతో మతత్వాన్ని నిలువరించాలని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనలో ఫెయిల్యూర్ అయితే దాని స్థానంలో బీజేపీ వచ్చే అవకావం ఉందన్నారు. హైడ్రాను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింప చేయాలని, దానికి చట్టబద్ధత కల్పించాలని, పర్యావరణాన్ని సహజ వనరులను కాపాడాలని డిమాండ్‌చేశారు. సమావేశంలో రాష్ట్ర కమిటీలోకి నూతనంగా అక్కనపల్లి యాదగిరి, గుమ్మడిరాజుల సాంబయ్యను తీసుకున్నట్లు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రాజా, నాయకులు శ్రీనివాస్, మల్లేశ్, రజిత, వీరునాయక్, కుమార్ పాల్గొన్నారు.

## వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

*రఘునాథపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త :*



వినాయకచవితిని పురస్కరించుకుని గణేష్ మండపాల వద్ద వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జనగామ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పండుగలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని, వినాయక నిర్వాహకులు నిబంధనలకు అనుకూలంగా నడుచుకోవాలని, అనుమతి తీసుకొని మండపాలకు సంబంధించిన ప్రతీ అంశాన్ని ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా సామరస్యంగా నిర్వహించుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేవిధంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జనగామ రూరల్ పరిధిలోని లింగాలఘణపురం రఘునాథపల్లి, చిల్పూరు మండలాల పరిధిలోగల ప్రజలు నిబంధనలు ఉల్లంగించిన వారిపై కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. త్వరలో నిర్వాహకులతో సమావేశం ఏర్పాటుకు శ్రీకారం చుట్టామని ఆయన వివరించారు. సమావేశంలో స్థానిక ఎస్ఐ నరేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ

*రఘునాథపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త :*



లయన్స్‌క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి కోశాధికారి లయన్ కోళ్లరాజుగౌడ్ పెళ్లిరోజు సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి వారు మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కందుల అనిల్‌కుమార్, కార్యదర్శి ప్రదీప్‌కుమార్, కోశాధికారి కోళ్లరాజుగౌడ్ హాజరయ్యారు. ఈసందర్భంగా అధ్యక్షులు అనిల్‌కుమార్ మాట్లాడుతూ క్లబ్‌లోని సభ్యులు వారి జన్మదినం, పెళ్లిరోజుల్లో ఏదేని ఒక సేవా కార్యక్రమాన్ని చేపట్టడం ఆనవాయితీగా మారిందన్నారు. ప్రార్థించే పెదవులకన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే నానుడిని లయన్స్‌క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి వారు తూచ తప్పక పాటిస్తుండడం హర్షించదగిన విషయం అన్నారు. కార్యక్రమంలో క్లబ్ పూర్వ అధ్యక్షులు శంకర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, అశోక్, రహీంపాషా, శ్రీనివాస్, కృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా కన్నయ్య జన్మదిన వేడుకలు

**-పలు పాఠశాలల్లో వేశాదారణలతో**

**చిన్నారుల ప్రదర్శనలు**

*నర్సంపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త*

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నర్సంపేట పట్టణంలోని మదర్స్ ల్యాండ్ హైస్కూల్‌లో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఘనంగా నిర్వహించుకున్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా అట్టి కార్యక్రమాన్ని ఏర్పాటు చేపి పిల్లల చేత ఉట్టి కొట్టించడం



జరిగిందని ఇట్టి కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పశికంటి రమేష్, కరస్పాండెంట్ నవిత, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**-గీతాంజలి పాఠశాలలో....**

నర్సంపేట పట్టణంలోని మల్లంపల్లి రోడ్డులో గల గీతాంజలి ఇంగ్లీషుమీడియం హైస్కూల్ నందు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ గూడూరు ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఈ వేడుకలలో సుమారుగా 150మంది విద్యార్థిని విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేశాదారణలో వచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీకృష్ణ గోపికల వేశాదారణలో ఉన్న విద్యార్థులు నృత్యాలతో అందరిని అలరించారు. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులు ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గూడూరు ప్రవీణ్‌కుమార్, రాధా, పూర్ణచందర్, రాజు, మహేష్, అజయ్, వీరన్న, రాజగౌడ్, శ్రీలత, లత, చందన, రజిత, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**-విజ్‌డమ్‌పాఠశాలలో....**

విజ్‌డమ్ ప్రీస్కూల్‌లో శ్రీకృష్ణ జన్మష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల కరస్పాండెంట్ జహంగీర్, డైరెక్టర్ జావెద్,



ప్రిన్సిపాల్ ఫహీంసుల్తానా కార్యక్రమాన్ని ప్రారంభించగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపిక వేశాదారణలో అలరించారు. 120మంది విద్యార్థులు వేశాదారలో నృత్యం చేస్తూ పలువురిని ఆకర్షించడం జరిగింది. చిన్నారులు అందంగా అలంకరించుకొని పాఠశాలకు వచ్చి తమ తమ ప్రావీణ్యతను చాటుకున్నారు. ఉట్టికొట్టే కార్యక్రమంలో చిన్నారులు పాల్గొని తమ ఆనందోత్సవాలను వెలిబుచ్చారు. కృష్ణుడి గీతాలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జావేద్ మాట్లాడుతూ మన భారతదేశం అన్ని మతాలకు స్వర్గం లాంటిదని, భారత దేశంలో నివసించే ప్రజలంతా కుల మతాలకతీతంగా అన్నదమ్ముల వలె కలిసి మెలసి ఉండాలని, విద్యార్థులంతా బాల్య దశ నుండే దేశభక్తిని అలవర్చుకోవాలని, తద్వారా ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని మొదటి స్థానంలో నిలపగలుగుతామని మన అందరిదీ ఒకే జాతి, అది భారత జాతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఫహీమ్ సుల్తానా, అకాడమిక్, ఇంచార్జి హరిక, ఉపాధ్యాయులు భద్రయ్య, శ్రీలత, విద్య, సరితారాణి, మాధవి, రాధిక, అఖిల, స్వాతి, సౌజన్య, అనిత, రజనీకుమారి, వినీల, అస్రా, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**నెక్కొండలో....**

నెక్కొండలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని గోమాతకు విశేష పూజలు జరిపారు. గోమాతకు షోడశోపచార పూజ చేసి పండ్లు కూరగాయలు నివేదించారు. కృష్ణ అష్టోత్తర శతనామార్చన చేశారు. శ్రావణ సోమవారాన్ని పురస్కరించుకొని రుద్రాభిషేకం చేశారు. భక్తుల కోరిక మేరకు అఘోరగౌరి పాశుపత రుద్రహోమం చేశారు. శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామికి, అంజనేయస్వామికి, హనుమత్ లక్షణ సమేత సీతారామచంద్రస్వామికి గోత్రనామాదులతో అర్చన చేశారు. ఆలయ అర్చకులు శాస్త్రీ ఆధ్వర్యంలో వేద జ్యోతిష పండితులు, జ్యోతిష వాస్తు బ్రాహ్మ శ్రవణ్‌శాస్త్రీ పర్యవేక్షణలో పండితులు గోపాలకృష్ణమూర్తి శర్త, నిఖిల్,



శర్మలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం ప్రతినిధులు, రామలింగేశ్వరసేవాసమితి సభ్యులు గన్ను సత్యం, గన్ను కృష్ణ, కిషన్, గుమ్మడపల్లి లక్ష్మీనారాయణ, బొల్ల శివకుమార్, రాజ్‌కుమార్, స్కూల్ కరస్పాండెంట్, అశోక్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**గౌతమి విద్యానికేతన్‌లో....**

గౌతమి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. వేడుకలు పురస్కరించుకొని పాఠశాల కరస్పాండెంట్ అనంతుల కల్పన పాల్గొన్నారు. పిల్లలు విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషంలో పాఠశాలలో హడావుడి వాతావరణం ఏర్పడింది. విష్ణువు దశావతాల్లో ఒకటైన కృష్ణుడి అవతారంలో కృష్ణుడు మానవాళికి సంబంధించిన ఎన్నో మంచి బోధనలు గీతా ద్వారా అర్జునునికి బోధించారు. ఈ బోధనలు నేటికి మనం మన సమాజంలో చూస్తూ ఉంటాం. భగవీనధత మనల్ని సరైన మార్గంలో నడిపించడానికి ఎంతగానో తోడ్పడుతుంది. మానవాళికి మార్గదర్శకంగా ఉంటుంది. కృష్ణుడు జన్మించిన శ్రావణమాసం కృష్ణపక్షం అష్టమి రోజున కావడం వలన ఈ రోజున కృష్ణాష్టమిగా జరుపుకుంటాం ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సైన్స్ సామాజిక పురోగతికి పునాది

**-ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి**

*నర్సంపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త*

సైన్స్ సామాజిక పురోగతికి పునాది అని ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి అన్నారు.సోమవారం జన విజ్ఞాన వేది వరంగల్ జిల్లా ఐదవ మహాసభ నర్సంపేటలోని మదర్స్ ల్యాండ్ హైస్కూల్లో జరిగింది.జిల్లా అధ్యక్షులు డాక్టర్ పెండెం భాస్కర్ అధ్యక్షతన ప్రారంభమైన మహాసభలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎన్ఐటి రిటైర్డ్ ప్రొఫెసర్ కే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సమాజంలో శాస్త్రీయ దృక్పథం శాస్త్ర ప్రచారం పెంపొందించడం కోసం జనవిజ్ఞాన వేదిక గత 36 సంవత్సరాలుగగా కృషి చేస్తుందని అన్నారు. సైన్స్ పరిశోధన ఫలితాలను సామాన్య ప్రజల చెంతకు తీసుకెళ్లడానికి అనేక చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. సైన్స్ లేకుండా జీవకోటి మనుగడ సాధ్యం కాదని సైన్సే మన పురోగతికి పునాధి అని అన్నారు. రాతియుగం నుండి రాకెట్ యుగంలోకి పరిణామం చెందినటువంటి నేటి సమాజం అనేక మూఢనమ్మకాల భారినపడి



తిరోగమణం వైపు ప్రయాణిస్తుండడం విచారకరమని అన్నారు. నేటి విజ్ఞాన ప్రపంచంలో నివసిస్తున్న మనం మేధావులు, యువకులు, మహిళలు విద్యార్థులు సమిష్టిగా కృషి చేసి ప్రజలను మూఢనమ్మకాల నుండి విముక్తులను చేయాలని విజ్ఞాప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మూడనమ్మకాల నిషేద చట్టాన్ని వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేశారు. మహాసభ అనంతరం ప్రతినిధుల సభ సమావేశమై వరంగల్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నది అధ్యక్షులుగా మోతే ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుగులోతు సుధాకర్, కోశాధికారిగా ఎం.అశోక్‌లు ఎన్నికయ్యారు. గౌరవ అద్యక్షులుగా డా.ఎం.జయుడు, పెండెం భాస్కర్, ఉపాధ్యక్షులుగా పాచికంటి రమేష్ పి.కుమార్‌రెడ్డి, బి.శ్రావణ్‌కుమార్, ఎ.సుధాకర్‌రెడ్డి, వి.మాధవి, ఎస్.జ్యోతి, కార్యదర్శులుగా ఇంద్రసేనారెడ్డి, దుర్గాచారి, బి.నరసింహ, శ్యాంసుందర్, ఏ.రాజు, ఎన్నికయ్యారు. సబ్ కమిటీ కన్వీనర్‌గా విద్యా విభాగం వి.మాధవరెడ్డి, ఆరోగ్యం డాక్టర్ శంకర్‌శాస్త్ర ప్రచారం ఎస్.సురేష్, పర్యావరణం బూర్గు నవీన్, సమత, విభాగం ఎం.మాధవి, సాంస్కృతిక విభాగం చాగంటి యాకయ్య, చెకుముఖి ఎండి.రాయబోస్, సోషల్ మీడియా ఎస్.సురేష్, సోషల్ జస్టిస్ జిజుల సాగర్, అడిట్ సంతోష్‌కుమార్‌లు ఎన్నికయ్యారు. జిల్లా కమిటీ సభ్యులుగా ఎం.రమణారెడ్డి, బి.రఘుపతి, బికీరియా, పాక శ్రీనివాస్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జగదీశ్వర్, గోక రామస్వామి, గుంటి రాంచందర్, ఎండి అలీ, జిల్లా పరిశీలకులు ఎం.వెంకటేష్, ఏ.భద్రయ్య, కొర్ర రమేష్, టి.చక్రపణి, ప్రతినిధులు హాజరై మహాసభలకు సౌహార్ధ ప్రతినిధిగా హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.బిక్షపతి హాజరయ్యారు.

# నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## గణపతి ఉత్సవాల ఏర్పాట్లు

*నెక్కొండ, ఆగస్టు 26, ప్రభాతవార్త*



యావత్ యూత్ ఆధ్వర్యంలో నెక్కొండ మండల కేంద్రం తహసీల్దార్ సెంటర్లో గణపతి నవరాత్రుల ఏర్పాట్లకు భూమి పూజ చేసిన టిపిసిసి సభ్యుడు, యావత్ యూత్ గౌరవ అద్యక్షుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల కేంద్రలో యువత యూత్ సుమారుగా 30 సంవత్సరాల నుండి గణపతి నవరాత్రులను గ్రామస్తుల సహాయ సహకారాలతో వారి శక్తి కొద్ది నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా గణపతి నవరాత్రి ఉత్సవాలు ఉత్సవాల ఏర్పాట్లకు ఇప్పటి నుండి ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ కార్యక్రమంలో యువత యూత్ అద్యక్షుడు శ్రీరంగం సంపత్, యువత యూత్ సభ్యులు మోడెం సురేష్, గందం సుభాకర్, చల్లా శ్రీపాల్‌రెడ్డి, మేరుగు విజయ్, మహమ్మద్ అన్వర్, కుసుమ చెన్నకేశవులు, పేరాల ఉపేందర్, కొల్లు హరిప్రసాద్, కొల్లు రామచంద్రారెడ్డి, జీజుల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్‌ఆర్‌సి మండల అధ్యక్షుడుగా ఆవునూరి కిషోర్

*నల్లబెల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త*



జాతీయ మానవ హక్కుల కమిటీ మండల అధ్యక్షునిగా మండలంలోని పంతులపల్లి గ్రామానికి చెందిన ఆవునూరి కిషోర్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు గోరపూడి భాస్కర్ జిల్లా అద్యక్షుడు నల్ల రవికుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో సోమవారం ఎన్‌హెచ్‌ఆర్పి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న భాస్కర్, రవికిరణ్ మాట్లాడుతూ ప్రజలు తమ హక్కులు విధుల పట్ల తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఆవును కిషోర్, మండల ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన గుమ్మడి వేణును ఉపాధ్యక్షులుగా ఉప్పుల శ్రీధర్, కార్యవర్గ సభ్యులుగా హరీష్, ఎండి.యాకుబ్‌పాషా, సాయికుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు ఏ.చిరంజీవి, జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘం రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు నెహ్రూనాయక్, ఎన్నికల కన్వీనర్ కొమ్ముల శ్రీనివాస్, అధికార ప్రతినిధి జరుపుల ప్రవీణ్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల నియామకం

*చెన్నారావుపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త*

మండలంలో ఖాళీగా ఉన్న గ్రామ పంచాయతీలకు ఇన్‌చార్జీ కార్యదర్శులకు నియామకం చేస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాల జారీ చేసినట్లు ఎంపిడివో శ్రావణి సోమవారం తెలిపారు. చెన్నారావుపేట గ్రామ పంచాయతీ కార్యదర్శిగా కే.రంజిత్‌కుమార్, కాల్‌నాయక్‌తండా కార్యదర్శిగా జ్యోతి, కందిగడ్డతండా కార్యదర్శిగా శ్యామ్‌ప్రసాద్, కోనాపురం, కార్యదర్శిగా ఆర్.రాజుకుమార్‌లను ఇన్‌చార్జీ కార్యదర్శులుగా నియామకం చేస్తూ ఉత్తర్వులను అందించడం జరిగిందన్నారు.

# సీఐటీయు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ



కోల్‌బెల్ట్, ఆగస్టు26, ప్రభాతవార్త
కార్మిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటియు) భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య ఆధ్వర్యంలో సోమవారం కేటికే 6వ గని వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కంపేటి రాజయ్య మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో సింగరేణికి వచ్చిన లాభాలను ఇప్పటికి వరకు ప్రకటించ లేదని అన్నారు. ప్రతి ఏటా మాదిరిగా కార్మికులకు లాభాలలో వాటాను 35 శాతం చెల్లించాలని డిమాండ్ చేశారు. కోలిండియాలో 2011లో చేసుకున్న ఒప్పందం ప్రకారం అలవెన్స్‌లపై ఐటీ మాఫీ చేయాలని కోరారు. ఈ ఒప్పందాను అమలుచేయనందున సింగరేణి కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగినప్పటికి ఇప్పటి వరకు స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించనందున కార్మికుల సమస్యలు అనేకం పరిష్కారం లభించటం లేదన్నారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి చాలా రోజులు గడచినా నేటి వరకు ఆయా సంఘాలకు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల హోదాను కల్పించనందున యాజమాన్యంతో ఒప్పందాలు జరగటం లేదన్నారు. సింగరేణి సంస్థకు ఇతర ప్రభుత్వరంగ సంస్థలు బకాయి పడిన మొత్తాలను చెల్లించనందున అప్పుల వలయంలో చిక్కుకుంద న్నారు. సింగరేణి కార్మికుల సమస్యల విషయంలో కోల్‌బెల్ట్ ప్రాంతానికి చెందిన ఎంఎల్ఎలు సైతం పట్టించుకోవటం లేదన్నారు. కేటికే 6వ గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో నాయకులు కత్తెరశాల తిరుపతి, మీనుగు రవి, లక్ష్మణ్, రవీందర్, గద్దం అంజయ్య, కిషన్, భూమయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

**-మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివకుమార్**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 26 :



ప్రజలందరూ సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివకుమార్ అన్నారు. ఆయన సోమవారం మండలంలోని అశోక్‌నగర్, తోగ్గూడెం గ్రామాల్లో నిర్వహించిన హెల్త్‌క్యాంపుల్లో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఇంటివద్ద పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటినిల్వలు లేకుండా చూసుకోవాలని అన్నారు. జ్వరం వస్తే వెంటనే ఆస్పత్రికి రావాలని, ప్రజలందరూ తమ ఆరోగ్యంపట్ల ప్రత్యేకశ్రద్ధ పెట్టాలన్నారు. తొలుత హెల్త్‌క్యాంపుల్లో ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. హెచ్ఈవో గొంది వెంకటేశ్వర్లు, హెచ్‌వీ జానకీ, వైద్యసిబ్బంది ఉమేష్, వెంకటలక్ష్మి, విజయలలిత, అనసూర్య, పార్వతి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గీతాశ్లోకాల పోటీలు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 26 :
మణుగూరు పట్టణంలో శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకొని సోమవారం హార్వ్‌ఫుల్‌నెస్, శ్రీరామచంద్రమిషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గీతాశ్లోకాల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వహింధూపరిషత్, గీతాప్రచారసమితి అధ్యక్షులు నెట్టం రాధాకృష్ణ, పితాని రామసత్యనారాయణ, బాలకృష్ణ, సంధ్యారాణి, భాస్కర్, విద్యారాణి, కనకలక్ష్మి, శ్రీలక్ష్మి, రవీందర్, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ఫీవర్ సర్వే చేపట్టిన వైద్యసిబ్బంది

అశ్వాపురం,ఆగస్టు26,ప్రభాతవార్త.
మండల వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన ఆదేశాలమేరకు ఆదివారం సీనియర్ ఎఎన్ఎం లలితకుమారి ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది మొండికుంటలో ఇంటింటా ఫీవర్ సర్వే నిర్వహించారు.గ్రామంలోని ప్రధాన సెంటర్లలో వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి మలేరియా టైఫాయిడ్ వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న రోగులకు మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వైద్యసిబ్బంది సీజనల్ వ్యాధులపట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను రోగులకు వివరించారు.పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకోవాలని,డ్రైనేజీలో మురికినీరు నిల్వలేకుండా చూసుకోవాలని సూచించారు.నీటితొట్లల్లో వృధాగా వున్న నీటిని తొలగించారు.ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు నాగమణి,దేవి ఆశావర్కర్లు అన్నపూర్ణ కృష్ణవేణి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌కు గురైన మహిళ మృతి

**- అపస్మారక స్థితిలో మృతురాలి భర్త**

పినపాక, ఆగష్టు 26 - ప్రభాతవార్త:
మండల పరిధిలోని పాండురంగాపురం గ్రామానికి చెందిన కొమరం సమ్మక్క సోమవారం ఉదయం విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... కిరాణా షాపు నడుపుతున్న కొమరం సర్వేశ్వరరావు సోమవారం ఉదయం దుకాణంలో సరుకులు సర్దుతున్న సమయంలో ప్రమాదశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. గమనించిన స్థానికులు అతన్ని రక్షించగా అదే సమయంలో విద్యుత్ ప్రమాదానికి కారణమైన విద్యుత్ తీగెకు భార్య కొమరం సమ్మయ్య ప్రమాదశాత్తు తగలగా స్పృహ తప్పి పడిపోయింది. గమనించిన స్థానికులు వెంటనే ప్రైవేట్ వాహనంలో మణుగూరు వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రికి షాక్ గురైన భార్యాభర్తలను తీసుకెళ్లారు. వైద్య పరీక్షలు జరిపిన వైద్యులు అప్పటికే సమ్మక్క మృతి చెందినట్లు తెలిపారు. మరొకరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. మృతురాలికి 5 సంవత్సరాల బాబు, 4 సంవత్సరాల పాప ఉన్నారు. విషయం తెలుసుకున్న స్థానిక ఇ బయ్యారం ఎస్సై రాజ్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి కారణమైన వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఆయన తెలిపారు. సమ్మక్క మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**- కన్నుల పండువగా ఉట్టికొట్టే కార్యక్రమం**

పినపాక, ఆగష్టు 26 - ప్రభాతవార్త:



మండల వ్యాప్తంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. సోమవారం తెల్లవారు జామున నుంచే భక్తులు ఆలయాలకు బారులు తీరారు. ఇ బయ్యారం గ్రామంలో గల శ్రీ కృష్ణుడి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. చిన్ని కృష్ణయ్యకు ప్రీతిపాత్రమైన పాలు, నెయ్యి, వెన్న నేవద్యంలో సమర్పించారు. గ్రామాల్లో తల్లిదండ్రులు పిల్లలకు కృష్ణుడు, గోపిక వేషాలు వేసి మురిసిపోయారు. కృష్ణుడి వేషధారణలో ఉన్న చిన్నారులు ఉట్టి కొట్టేందుకు పోటీ పడనడరు. అదే విధంగా గోపాలరావు పేట గ్రామంలో కురుమా గొల్లల ఆరాధ్య దైవం శ్రీకృష్ణుడు జన్మించిన రోజు శ్రీకృష్ణాష్టమి కావడంతో గ్రామంలోని యాదవులు గ్రామ ప్రజలు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## రోడ్లపైనే లారీలు

**- ప్రజల అవస్థలు**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 26 :
మణుగూరు పట్టణంలో రోడ్లపైనే లారీలు నిలిపివేస్తున్నారు. దీంతో ప్రజలు తీవ్ర అవస్థలుపడు తున్నారు. మణుగూరు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించిన ప్పటికీ లారీఓనర్లు, అసోసియేషన్ల నాయకులు కనీసం పట్టించు కోవట్లేదు. నడిరోడ్డుపైనే లారీలను నిలిపివేయడంతో ప్రయాణికులు, ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఎప్పుడు ఏప్రమాదం జరుగుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీస్‌శాఖ అధికారులు రోడ్లపై లారీలను నిలపకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కోల్‌బెల్ట్, ఆగస్టు26, ప్రభాతవార్త



సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రగిరి శంకర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని సంఘం కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణిలో లక్షకుపైగా కార్మికులతో కొనసాగగా పాలకులు చేపట్టిన పలు సంస్కరణల మూలంగా 2024లో 30 వేల మంది పనిచేస్తున్నారని అన్నారు. దిగిపోయిన 80 వేల మంది కార్మికులకు పెన్షన్ మాత్రం పెరగలేదన్నారు. సింగరేణి సంస్థను ప్రవేట్‌పరం చేయటం కోసం పాలకులు అనేక కుతంత్రాలు పన్నుతున్నారని, ఇందులో భాగంగానే బొగ్గు బ్లాకులను వేలం వేయటానికి రంగం సిద్ధం చేశారన్నారు. సింగరేణిలో డిస్మిస్ అయిన 46 మంది కార్మికులకు ఎటువంటి షరతులు లేకుండా అందజేయాలని, సింగరేణి కార్మిక కుటుంబాలకు మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలన్నారు. సింగరేణి కార్మికులకు సొంతింటి కల అమలు చేయటం కోసం ప్రతి ఒక్కరికి 250 గజాల ఇంటి స్థలంను కేటాయించాలని కోరారు.

## ఆలయ ధ్వజస్థంభ పునఃప్రతిష్టకు సహకరించాల్సి బాధ్యత మనందరిది

గార్ల, ఆగష్టు26 ప్రభాతవార్త:



మండల పరిధి మర్రిగూడెం గ్రామ సమీపం లో వెలసిన భూదేవి శ్రీదేవి సమేత వేట వెంకటేశ్వ రస్వామి ఆలయ ంలో ధ్వజస్థంభ పున: ప్రతి ష్ఠ మహోత్సవాన్ని సజావుగా జరిపించుకోవడం మనందరి బాధ్యత అని దైవకార్యక్రమాన్ని రాజకీయకోణంలో చూడకుండా విజయవంతం చేయాలని బిజెపి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు గుండెబోయిన నాగమణి కోరారు. సోమవారం బిజెపి మండల నాయకులతో కలిసి శ్రీవేటవెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మాట్లాడారు. యేండ్ల తరబడి నుండి స్థానిక శాసనసభ్యులు ఏనాడు ఆలయ అభివృద్ధిని పట్టించుకున్న పాపానపోలేదని ధ్వజస్థంభ పునఃప్రతిష్ట దైవకార్యక్రమం విషయంలో ఏదోపొరబాటు జరిగినట్లు రాద్ధాంతం చేయడం తగదన్నారు. మండలానికి చెంది విదేశాల్లో స్థిరపడ్డ స్వామివారి భక్తులు పులిగోపాలరెడ్డి, ప్రమీలరెడ్డి దంపతులు ఆలయ పునఃనిర్మాణం, ఆలయ అభివృద్ధికి 1కోటి5లక్షలు విరాళం చేసి పునఃనిర్మాణానికి పాటుపడటమే కాక ధ్వజస్థంభ పునఃప్రతిష్టకు 10లక్షల రూపాయలు ప్రకటించడం జరిగిందని, ఆలయకమిటి గ్రామపెద్దలు త్రిపి ఒక్కరు సహకరించి మహోత్తర దైవకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. వాయిదాలు వేయకుండా రాజకీయాలకు అతీతంగా బాగస్వాములై సజావుగా జరిపించేందుకు తమవంతు సహకారం ఇవ్వాలని సూచించారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు జంపాలశ్రీను, మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ దేవా, వెంగళి బుచ్చిబాబు, విశ్వహిందూపరిషత్ జిల్లా నాయకులు మల్సూర్, శేఖర్, అజ్మీరరాము, రాజు, తదితరులున్నారు.

## ఎల్లయ్య కుటుంబానికి ఆర్థికసాయం అందచేత

దేవరుప్పుల, ఆగష్టు 26 ప్రభాతవార్త :
పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకుడు బట్ట ఎల్లయ్య అనారోగ్యంతో గత మూడురోజుల క్రితం మరణించాడు. కాగా, సోమవారం మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. పార్టీ నాయకులు కాసారపు ధర్మారెడ్డి, ఓడపల్లి రవీందర్, బోనగిరి యాకస్వామి, అంజయ్య, రాంచంద్రారెడ్డి, నడిదే చెలమారెడ్డి, ఉప్పుల ఉప్పలయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మానవాళి మనుగడకే ముప్పుగా మారిన కోతులు, కుక్కలు

**-తక్షణమే మెల్కొనకపోతే జనజీవనం అస్తవ్యస్తం**

**-శాశ్వత పరిష్కారానికై రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా**

**-ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు**



*మహబూబాబాద్,ఆగష్టు26,ప్రభాతవార్త*

మానవాళి మనుగడకే కోతులు, కుక్కలు, దోమలు ముప్పుగా మారాయని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. సోమవారం ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికార యంత్రాంగం తక్షనమే మెల్కొనకపోతే జనజీవనం అస్తవ్యస్తం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఇప్పుడు సామాజిక సమస్య అని తెలంగాణ ప్రజలను ఆర్థికంగా దెబ్బతీసే సమస్య అని దీంతో ప్రజలు బిక్కుబిక్కు మంటూ జీవిస్తున్నారన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని కనుక్కోవాలన్నారు. జీవకోటి మధ్య సమతూల్యం ఎంత అవసరమో మానవాళి రక్షణకు చర్యలు తీసుకోవడం అంతే అవసరం అన్నారు. ఈ సమస్యను శాసనమండలిలో లెవనెత్తానని దీన్ని అత్యవసరమైందిగా, ప్రాధాన్యత ఇవ్వాల్సిన విషయంగా తీసుకొని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటి వరకు తెలంగాణలో కోతులు, కుక్కలు కరువడంతో 342కేసులు నమోదైనట్లు తెలిపారు. తెలంగాణలో ఎక్కడ చూసినా ఒక్కటే వార్త వినిపిస్తుంది. కోతులు, కుక్కలు చిన్నపిల్లలపై దాడులు చేసి చంపేస్తున్నాయని వింటున్నామని అన్ని రాజకీయ పార్టీలు, సామాజిక సంస్థలు, ప్రజాసంఘాలు కలసికట్టుగా కృషిచేయాలన్నారు. తెలంగాణలో కొన్ని ప్రాంతాల్లో వ్యవసాయ రంగం పూర్తిగా మారిపోయిందని కోతుల తాకిడితో రైతులు పంటల తీరును మార్చుకున్నారన్నారు. ప్రస్తుతం సాగుచేస్తున్న పంటలకు నష్టం వాటిల్లుతుందని ఉత్పాదకత కోల్పోవడం, తాము ఎంచుకున్న పంటలను సాగుచేయలేకపోవడం వల్ల రైతంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతుం దన్నారు. తెలంగాణలో కోతుల కాటుకారణంగా ప్రతి సంవత్సరం అనేక మరణాలు నమోదు అవుతున్నాయని దీనిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వాటి బారి నుండి రక్షించుకోవడానికి మానవులు ఖర్చు చేయాల్సి రావడంతో ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. కోతులు, కుక్కల బారి నుండి మనుషలను కాపాడడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి లెటర్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, నాయకులు రవి, మంగళంపెల్లి కన్న, జెర్రిపోతుల వెంకన్న, ఎడ్ల వేణు, కరుణాకర్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాల్లో డిజేలకు అనుమతి లేదు

**-మరిపెడ ఎస్సై బి.సతీష్**

*మరిపెడ,ఆగష్టు26,ప్రభాతవార్త*



సెప్టెంబర్ 7న నిర్వహించే గణేష్ ఉత్సవ మండపాల్లో డిజెలకు అనుమతి లేదని మరిపెడ ఎస్సై బోలగాని సతీష్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో వారు మాట్లాడుతూ గణేష్ ఉత్సవ మండపాల నిర్వహకులు 24గంటలు అందుబాటులో ఉండి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చూడాలన్నారు. మంటపాల వద్ద మండే వస్తువులు, టపాసులు ఉంచరాదని, డ్రమ్ములో నీటిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మైకుల కొరకు పై అధికారుల అనుమతి పొందాలన్నారు. అదేవిధంగా స్థలం యొక్క యజమాని, విద్యుత్‌శాఖ అనుమతి పొందాలన్నారు. అధిక శబ్ధం వచ్చే విధంగా సౌండ్ పెట్టరాదన్నారు. మండపాల వద్ద మద్యపానియాలు, జూదం ఎద్దైనా చట్టవిరుద్ధమైన, సంఘ వ్యతిరేకమైన పనులు చేయరాదన్నారు. మంటపాల వద్ద సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకుంటే మంచిదన్నారు. ఎద్దైనా అత్యవసరమైతే డయల్ 100కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయాలన్నారు. వారి వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పెషంట్‌ల వివరాలు జిల్లా కార్యాలయానికి తెలియజేయాలి

*మహబూబాబాద్,ఆగష్టు26,ప్రభాతవార్త*

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిరోజు పెషంట్ల వివరాలు నమోదు చేసుకొని ఎంతమందికి పరీక్షలు నిర్వహించారు నివేదికను ప్రతిరోజు జిల్లా వైద్యశాఖ కార్యాలయానికి తెలియజేయాలని సబ్‌యూనిట్ ఆఫిసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. సోమవారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న జ్వర పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్వరబాదితుల యొక్క గ్రామం, ఇంటి నెంబరు, సెల్‌నెంబరు, పూర్తి చిరునామను నమోదు చేసుకోవాలన్నారు. పరీక్షల అనంతరం డెంగ్యూ, మలేరియా పాజిటివ్ నిర్ధారణ అయినచో చికిత్స అందిస్తున్నామన్నారు. గ్రామాల్లో తిమోపాస్, బ్లీచింగ్ ఆయిల్ బాల్స్ వేయించడం జరుగుతుందన్నారు. గర్భిణీ స్త్రీలను నమోదు చేసుకొని ఎవరైనా డెలివరికి దగ్గర్లో ఉంటారో వారిని అడ్మిట్ చేసుకొని నార్మల్ డెలివరి అయ్యేలా చూడాలన్నారు. ఎవరు ఇబ్బంది పడకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు శ్రీలత, శైలజ, ఆశాలు, స్టాఫ్ నర్సులు తదితరులు పాల్గొన్నారు.



## సిఎంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రవీందర్‌రావుపై కేసు నమోదు చేయాలి

**-టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సిఐ దేవెందర్**

**ఫిర్యాదు చేసిన ఘనపురం అంజయ్య**

*మహబూబాబాద్,ఆగష్టు26,ప్రభాతవార్త*



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావుపై తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని మహబూబాబాద్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఘనపురం అంజయ్య అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సిఐ పెండ్యాల దేవెందర్‌కు పిర్యాదును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిని పట్టుకొని తీవ్రస్థాయిలో చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల రవీందర్‌రావు ఇంటి ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్సీకి అహంకారం పెరిగి ఇలాంటి వ్యాఖ్యలకు పాల్పడ్డారని అన్నారు. ఎస్సారెస్పి కాలువను ఆక్రమించుకొని బి.ఈడి కాలేజిని నిర్మించుకున్నారని ఆరోపించారు. నువ్వు చేసిన తప్పుడు పనులను కచ్చితంగా సిఎం దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకునే విధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు దస్రునాయక్, పింద్రాల రాందాసు, తోట వెంకన్న, వీరేందర్, వెంకటేశ్వర్లు, గుంజె హన్మంతు, సింగం మనోహర్, వరప్రసాద్, సతీష్, ఫజాయ్, కృష్ణ, సంతోష్, రాము, వెంకన్న, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

*మహబూబాబాద్ నెహ్రూ సెంటర్,ఆగష్టు26,ప్రభాతవార్త*



శ్రీ కృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందురోజే పలు పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా చిన్నారులకు శ్రీకష్ణ,గోపికమ్మల వేషాధారణలు వేయించి కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కుంటుంబంలోని మహిళలు తమ పిల్లలకు శ్రీకష్ణ, గోపికమ్మల వేషాధారణలు వేయించి మురిసిపోయారు. యాదవులకు ప్రీతిపాత్రమైన పర్వదినం సందర్భంగా జిల్లాకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో యాదవులు పురవీదుల్లో ఎత్తుగా ఉట్లు కట్టి వాటిని కొట్టేందుకు యాదవులు పోటీ పడ్డారు. అందుకే ఈ పండుగను ఉట్లపండుగ అని కూడా అంటారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో వైష్ణవ ఆలయాలకు, కృష్ణమందిరాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. దుష్ట శిక్షణ శిష్టరక్షణ కోసం మహా విష్ణువు తన ఎనిమిదవ అవతారంగా అవతరించిన ఈ కృష్ణాష్టమి రోజున భక్తులు ఉపవాసాలు ఉండి భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణున్ని పూజించారు.

# మహబూబాబాద్ వార్త



**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

*మరిపెడ,ఆగష్టు26,ప్రభాతవార్త*



మున్సిపాలిటి కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు శ్రీకృష్ణాష్టమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. భక్తులు ఉపవాసం ఉండి శ్రీకృష్ణున్ని పూజించారు. శ్రావణమాసంలో లభించే పండ్లు, అటుకులు, బెల్లం, వెన్న, పెరుగు, మీగడను నైవేద్యంగా సమర్పించారు. స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఉయ్యాల కట్టి అందులో శ్రీకృష్ణుని విగ్రహాన్ని ఏర్పాటు చేసి కీర్తనలు ఆలపించారు. పురవీదుల్లో ఎత్తుగా ఉట్లు కట్టి వాటిని కొట్టేందుకు యాదవులు పోటీ పడ్డారు. అందుకే ఈ పండుగను ఉట్లపండుగ అని కూడా అంటారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో వైష్ణవ ఆలయాలకు, కృష్ణమందిరాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. దుష్ట శిక్షణ శిష్టరక్షణ కోసం మహా విష్ణువు తన ఎనిమిదవ అవతారంగా అవతరించిన ఈ కృష్ణాష్టమి రోజున భక్తులు ఉపవాసాలు ఉండి భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణున్ని పూజించారు.

## పోపన్న పోరాట స్ఫూర్తితో రాజ్యాధికారం సాదిద్దాం

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగష్టు26,ప్రభాతవార్త*



పాపన్న పోరాట స్ఫూర్తితో రాజ్యాధికారం సాదిద్దామని జాతీయ అధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘాల జేఏసి రాష్ట్ర చైర్మన్ అమరవేణి అన్నారు. పాపన్నగౌడ్ 374వ జయంతి వారోత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా అధ్యక్షుడు ముంజాల రాజేందర్‌గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాపన్నగౌడ్ ఆ రోజుల్లోనే అట్టడుగు వర్గాల ప్రజలను ఐక్యం చేసి మొగలు పాలకులను సైతం ఎదురొన్న వీరుడు పాపన్నగౌడ్ అని కొనియాడారు. పాపన్న పోరాట స్ఫూర్తితో ఎస్సి, ఎస్టి, బిసి మైనార్టీ ప్రజలు రాజ్యాధికారం కోసం పోరాడి రాజ్యాధికారం సాదించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బుడిగే భద్రసేనగౌడ్, జిల్లా అధికార ప్రతినిధి లింగాల వీరభద్రంగౌడ్, గడ్డం సమ్మయ్యగౌడ్, ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, ఓబిసి సెల్ పట్టణ కార్యదర్శి మారబోయిన వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1న జిల్లా ఆర్యవైశ్య అధ్యక్ష ఎన్నికలు

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగష్టు26,ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లా ఆర్యవైశ్య అధ్యక్ష ఎన్నికలు సెప్టెంబర్ 1న స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయంలో నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు నాళ్ల లక్ష్మినర్సింహరావు ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈ నెల 30న ఉదయం నామినేషన్‌ల స్వీకరణ, మధ్యాహ్నం నామినేషన్‌ల పరిశీలన ఉంటుందన్నారు. 31న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందన్నారు. సెప్టెంబర్ 1న ఉదయం 9నుండి మధ్యాహ్నం 2వరకు పోలింగ్ నిర్వహించి 3గంటల నుండి కౌంటింగ్ నిర్వహించి అనంతరం ఫలితాలు ప్రకటించనున్నట్లు తెలిపారు. తొర్రూరు డివిజన్‌కు చెందిన వారు మాత్రమే నామినేషన్‌కు అర్హులని పెర్కొన్నారు.

## ఆంధ్రా ముఖ్యమంత్రిని కలసిన ప్రేమ్‌చంద్‌వ్యాస్

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగష్టు26,ప్రభాతవార్త*



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని హైద్రాబాద్‌లోని ఎన్‌టిఆర్ భవన్‌లో మహబూబాబాద్ జిల్లా టిడిపి పార్టీ సీనియర్ నాయకులు ప్రేమ్‌చంద్ వ్యాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# నీ భాష మార్చుకో,నీస్థాయి సిఎంను విమర్శించేది కాదు : కాంగ్రెస్

## నీకు ఎమ్మెల్సీపదవి అడుక్కొని తెచ్చుకున్నది,జనం ఓట్లేసిందికాదు



*నెల్లికుదురు, ఆగష్టు 26, ప్రభాతవార్త*

ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు ముందుగా నీ భాష మార్చుకో,నీకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని విమర్శించే అంత గొప్పోనివి కావని,నీవు ఏనాడైన ప్రజలచేత ఎన్నికైయ్యావా..! నీవు అడుక్కుకుని,కొనుక్కుని తెచ్చుకున్న ఎమ్మెల్సీ పదవినీ చూసుకుని ఎగిరెగిరి పడ్తున్నావు,ఇప్పటికైనా నీవు వెనక్కి తిరిగి చూసుకో నీ గురించి ప్రజలేమను కుంటున్నారో తెలుసుకోమ్మని మాజీ జడ్పిటీసి, కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు ఎచ్ వెంకటేశ్వర్లు విమర్శించారు.సోమవారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో నెల్లికుదురు గ్రామశాఖ అధ్యక్షులు రత్నపురం యాకయ్య, మండల పార్టీ వర్కింగ్ అద్యక్షులు కుమ్మరికుంట్ల మౌనేందర్‌తోపాటు పలువురు నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....కాంగ్రేస్ పార్టీ అంటేనే మాట తప్పని మడిమతిప్పని పార్టీ అన్నారు.కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 8నెలల్లోనే రైతులకు వేలకోట్ల రుణమాఫీతోపాటు గృహాజ్యోతి,ఉచిత బస్సు,రూ.5వందలకే గ్యాస్ వంటి అనేక సంక్షేమాలు అమలుచేసింది మీకు కనపడటం లేదా అన్నారు.మీ బిఆర్ఎస్ పార్టీ 10సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని ఏలి కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలో వచ్చేవరకు అప్పుల రాష్ట్రంగా మార్చి ఖాళీ ఖనానాను ఇచ్చింది నీ ప్రభుత్వం కాదా అన్నారు.నీ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో ప్రజలను సొమ్మును కాళేశ్వరం,భగీరథ వంటి పథకాలతో దోచుకున్నారన్నారు.8నెలలకే ఇంత అరుస్తున్నారు,తెలంగాణ వస్తే తొలి ముఖ్యమంత్రి దళితున్ని చేస్తానని,మూడెకర భూమి ఇస్తామని,కేజి టు పిజి ఉచితవిద్య ఇచ్చారా అని ప్రశ్నించారు.నీ ప్రభుత్వం హాయంలో చెరువులు,కుంటలను ఖబ్జా చేసుకున్నారని,ఖబ్జాదారులను ప్రోత్సహించింది మీరె అన్నారు.మీరు చేసిన పాపాలను నేడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైడ్రా పేరుతో ఖబ్జాకోరులను గుండెల్లో దడపుట్టిస్తు ప్రభుత్వ భూములు,చెరువులు,కుంటలను రక్షిస్తున్న ముఖ్యమంత్రిని ప్రజలు హర్షిస్తున్నారన్నారు. అలాంటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని చెప్పుతో కొట్టాలి అనడం నీవిజ్ఞతను నిదర్శనమన్నారు.ఎమ్మెల్సీగా నీగౌరవం నిలుపుకోవలంటే ప్రభుత్వానికి మంచి సూచనలు ఇవ్వు స్వాగతిస్తుంది,అంతేగాని నీవు కొనుక్కుంటే పదవులు ఇచ్చినొల్లకు వత్తాసు పలుకాలని ఎదోఒకటి మాట్లాడితే సహించేది లేదని,మరోసారి ఈలాంటి సంఘటనలు పునారావృతం అయితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం అరుణ్‌కుమార్, మంచాల వెంకటేశ్వర్లు,చట్ల యాకయ్య,అజ్గర్ అలీ,ఎచ్ రవిలతోపాటు పలువురు పాల్గొన్నారు.

# వ్యసనాలకు దూరంగా ఉండాలి : ఎస్సై

*నెల్లికుదురు, ఆగష్టు 26, ప్రభాతవార్త*



దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని,యువత ఏలాంటి వ్యసనాలకు బానిస కాకుండా దూరంగా జీవితంలో ఉన్నతమైన స్ధానాకై ఒలక్ష్యంతో ముందుకు సాగాలని స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు యువతకు దిశానిర్దేశ్యం చేశారు.సోమవారం మండలంలోని పలుగ్రామాల్లో పర్యటించి,బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న యువతను గుర్తించి కౌన్సిలింగ్ ఇచ్చారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని,చట్టరీత్య చర్యలు తీసుకుంటామని,గంజాయిని సేవించి బానిసలు కారాదని, సులభంగా డబ్బు సంపాదించడం కోసం లోన్‌యాప్‌లను ఆశ్రయించి ఆర్దికంగ నష్టపోవద్దని,అసాంఘిక కార్యక్రమాలకు యువత దూరంగా ఉండాలని సలహాలు,సలహాలు అందచేశారు.చట్టవ్యతిరేకమైన బెల్లం,పిడిఎస్ బియ్యం వంటి అక్రమ వ్యాపారలకు పాల్పడితే ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు.

# ఓబిసి,మహిళ మోర్చ అధ్యక్షుల ఎన్నిక

*తొర్రూరు,ఆగష్టు 26,ప్రభాతవార్త,*





తొర్రూరు అర్బన్ మున్సిపల్ ఓబిసి,మహిళ మోర్చ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నికున్నట్లు అర్బన్ అధ్యక్షుడు అలిసేరి రవిబాబు తెలిపారు. సోమవారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ తొర్రూరు అర్బన్ ఓబిసి మోర్చ అధ్యక్షులుగా చెన్నోజు విజయ్‌కుమార్ మున్సిపల్ మహిళ మోర్చ అధ్యక్షులుగా దూకుంట్ల విజయ శ్రీనివాస్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ ఓబిసి,మహిళ మోర్చాలను బలోపేతం చేసేందుకు కృషి చేసా్తమని పార్టీ ఇచ్చే కార్యక్రమాలల్లో ఓబిసిలు,మహిళలను పాల్గోనే విధంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.అదే విధంగా మా నియమాకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రాంమోహాన్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్ కొలుపుల శంకర్,నియోజకవర్గ కన్వినర్ పూసాల శ్రీమాన్,రూరల్ అధ్యక్షులు కస్తూరి పూలేందర్,జలగం రవిందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# పేదలకు వరం సిఎం సహాయనిధి



నర్సింహులపేట,ఆగష్టు 26, ప్రభాతవార్త

సిఎం సహాయనిధి పేదలకు వరంలాంటిదని కాంగ్రేస్‌పార్టీ రూప్లాతండా గ్రామపార్టీ అధ్యక్షులు గుగులోతు వీరన్న అన్నారు. సోమవారం మండంలోని రూప్లాతండా గ్రామపంచాయతీ పరిధిలో సిఎం సహాయనిధికోసం ధరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు మంజూరైన చెక్కులను స్థానిక ఎమ్మెల్యే రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు ముద్దుతండా రెడ్యాశోభకు,బల్దియా తండాకు చెందిన బాలుకు అందచేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీను,సురేష్, మంజు, లచ్చు,నగేష్,సురేష్,బాలాజీ,లింగ తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**వైరా, ఆగస్ట్26,ప్రభాతవార్త:**

వైరా పట్టణంలో సోమవారం శ్రీకృష్ణాష్టమి పర్వదినం ఘనంగా జరుపుకున్నారు. శ్రీకృష్ణుని జన్మాష్టమి సందర్భంగా పాత శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు శ్రీకృష్ణుడు రాధాగోపికల వేషధారణలు వేసి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి ఇంట్లో మహిళలు శ్రీకృష్ణుని బొమ్మలకు నెమలి పించం మెడలో ముత్యాల హారాలు వేసి అచ్చం చిన్న కృష్ణుడిలా ఉయ్యాలలో ఉంచి పూజలు నిర్వహించారు. రకరకాల పిండి వంటలు తయారు చేసి నైవేద్యంగా పెట్టారు. గ్రామాల్లో, పట్టణంలో యువత ఉట్టి కొట్టి సంబరాలు కోలాహలంగా నిర్వహించారు. వైరాలోని కోదండ రామాలయం, శ్రీమహాలక్ష్మి అమ్మవారి దేవాలయం, శ్రీహరిహరసుత అయ్యప్ప క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శృంగేరి జగద్గురు మహా సంస్థానం పాత శివాలయంలో సందర్భంగా స్వామి వారికి త్రిశూల పాశుపత విధానంగా అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదం అందించారు. భక్తులకు శ్రీకేతముక్కల సురేష్‌శర్మ, కృష్ణాష్టమి విశిష్టతను వివరించారు. ప్రతి ఏడాది శ్రావణ మాసంలో కృష్ణ పక్షంలో వచ్చే అష్టం తిధినాడు శ్రీకృష్ణ జన్మాష్ట వేడుకను జరుపుకఉంటారని, ఈ పవిత్రమైన రోజుప్రపంచవ్యాప్తంగా జన్మాష్టమి లేదా గోకులాష్టమి వేడుకలను ఉత్సాహంగా జరుపుకుంటారు అని వివరించారు. హిందూ ఇతిహాసాలతో శ్రీమహావిష్ణువు 8వ అవతారం శ్రీకృష్ణుడు జన్మదినాన్ని జన్మాష్టములు లేదా గోకులాష్టమని పిలుస్తారని తెలిపారు. కృష్ణాష్టమి నాడు భక్తులు పగలంతా ఉపవాసం ఉండి సాయంత్రం శ్రీకృష్ణుని పూజిస్తారని శ్రావణమాసంలో లభించే పళ్ళు అటుకుల బెల్లం కలిపిన వెన్న పెరుగు మేగడ స్వామికి నైవేద్యంగా పెడతారని తెలిపారు. ద్వాపర యుగంలో జన్మించిన కృష్ణుడు నేటి కలియుగానికి ఆదర్శంగా నిలుస్తాడని అందుకే ఆయనను అందరూ తమ ఇష్టదైవం కొలుస్తారని తెలిపారు.

# తొర్రూరు వార్త

# గ్రామాల్లో శ్రీకృష్టాష్టమీ వేడుకలు

*ఇనుగుర్తి,ఆగష్టు 25, ప్రభాతవార్త*



మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో శ్రీకృష్టాష్టమీ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.కాగ చిన్ననాగారం గ్రామంలో శ్రీకృష్టాష్టమీ వేడుకలును యాదవసంఘం అధ్యక్షులు బొబ్బల ముత్తయ్య ఆధ్వర్యంలో నిర్వహించగా,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నెల్లికుదురు ఎస్సై రమేష్‌బాబు హాజరై పూజలు నిర్వహించి, జారుడుస్దంబంపై ఎగబాకే కార్యక్రమాన్ని తిలకించారు.కాగ అయా గ్రామాల్లో చిన్నపిల్లలకు వేసిన శ్రీకృష్ణుని వేషదారుణ పలువురిని ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి చిన్నాల కట్టయ్య,బైరు అశోక్‌గౌడ్,దాసరి ప్రకాష్,గాయపు జయపాల్‌రెడ్డి,కొయ్యేడి యాకాంతం,బైరు కొంరయ్య,ఎలగలబోయిన లింగయ్య,శ్రీనివాస్,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి బూత్‌కు 200 సభ్యాత్వాల నమోదు

*దంతాలపల్లి,ఆగష్టు 26, ప్రభాతవార్త*

బిజేపి కార్యకర్తలు మండలంలోని ప్రతి బూత్‌కు 2వందల సభ్యత్వాల నమోదు లక్ష్యంతో పనిచేయాలని సభ్యత్వ నమోదు ప్రముఖ్,జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని బిజేపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు గుండగాని భరత్‌కుమార్ ఆద్వర్యంలో సమావేశం నిర్వహించగా,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డోర్నకల్ నియోజవర్గ బిజేపి అభ్యర్ధిగా మొదటిసారి మండలానికి చెందిన మాజీ జడ్పిటీసి సంగీత హాజరై మాట్లాడుతూ.... ప్రతి బూత్‌లో బిజేపి పార్టీ సభ్యత్వాలు ఉండేవిదంగా అది ఓక్కోక్క బూత్‌కు 2వందలు మించి ఉండేవిదంగా సభ్యత్వాలు చేయించి జిల్లాలో మండలాన్ని సభ్యత్వ నమోదులో మొదటిస్దానంలో నిలుపాలని సూచించారు. మండల కార్యదర్శి కొమ్ము శోభన్,ఉపాద్యక్షులు బండి నరేష్, ఎస్సీ మోర్చా అద్యక్షులు సురేష్,బూత్ అధ్యక్షులు సత్యనారాయణ, మధురెడ్డి,లింగస్వామి,రమేష్,రాము పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ బాబురావుకు అరుదైన గౌరవపురస్కారం



**కొణిజర్ల, ఆగస్టు 26, ప్రభాతవార్త:** సీనియర్ జర్నలిస్ట్ టీయుడబ్ల్యుజే ఐజేయు జిల్లా కౌన్సిల్ సభ్యులు ప్రముఖ ధినపత్రిక రిపోర్టర్ మోటపోతుల బాబురావుకు అరుదైన గౌరవపురస్కారం లభించింది. సోమవారం విశ్వమాత నోబుల్ శాంతి బహుమతి గ్రహిత భారతరత్న అనర్తుల పాలిటికల్పవల్లి మధర్ తెరిసా జాతీయ అవార్డును చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ డే స్ప్రేయింగ్ ఇంటర్నేషనల్ యుఎస్ఏ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో ప్రధానం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ని విశాఖపట్నంలో జరిగిన అవార్డుల ప్రధా నోత్సవంలో స్దానిక పబ్లిక్ లైబ్రరీలో జరిగని సన్మానం సందర్భంగా జర్నలిస్టు బాబురావుకు అవార్డును ప్రదానం చేస్తూ ఘనంగా సన్మానించి సత్కరించి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పత్రికా రంగంలో అనేక సంవత్సరాలుగా బాధ్యతలు నిర్వర్తిస్తూ అంకిత భావంతో పనిచేసి సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు పొందటమే కాకుండా సమాజంలో తమకున్న శక్తి మేర నిరుపేద విద్యార్ధులకు అంగవైకల్యం కలిగినటువంటి విద్యార్ధులకు వృద్దులకు వివిధ రూపాలలో చేసిన సేవా కార్యక్రమాలకు గాను ఈ అవార్డు అందించడం జరిగిందని వారు తెలిపారు. ఈసందర్భంగా బాబురావు మాట్లాడుతూ.... తమకు మహా యోధురాలు ప్రపంచం కీర్తించదగినటువంటి మహాతల్లి మధర్‌గా పిలవబడిన మధర్ తెరిస్సా లాంటి గొప్ప వ్యక్తి పేరుమీద జాతీయ అవార్డు రావడం తమకు ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. ఈ అవార్డును తమ తల్లిదండ్రులకు తమ సతీమణికి తమ గ్రామానికి అంకితం ఇస్తున్నట్లు బాబురావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనైజింగ్ చైర్మన్ డా॥ వైఎస్ చిన్నారావు, యూనివర్సిటీ వైశాన్సులర్స్, డే స్ప్రేయింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ప్రతినిధులు వివిధ రంగాల్లో ప్రావీణ్యం పొందిన ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీరప్ప బోనాలు

*ఆలేరు ఆగష్టు 26 (ప్రభాతవార్త):*
ఆలేరు పురపాలక సంఘములో బీరప్ప బోనాలు సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా మహిళలు బోనమెత్తి ఊరేగింపు నిర్వహించారు. బోనాల ఊరేగింపులో డోలు వాయిద్యాల నడుమ శివసత్తుల పూనకాలు, యువకుల కేరింతలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. బీరప్ప స్వామికి భక్తి శ్రద్ధలతో భక్తులు, ప్రజాప్రతినిధులు పూజలు నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చాలని మొక్కులు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం పట్టణ అధ్యక్షులు ఎగ్గిడి శ్రీశైలం, పెద్ద కురుమ ఎగ్గిడి శ్రీనివాస్, మల్లయ్య, జెట్టా



సిద్దులు, కంతుల వెంకటేష్, చిన్నం యాదగిరి, ఎగ్గిడి రవి, బాలరాజు, మహేష్, సాగర్, ప్రశాంత్, ఎమ్మె కళ్యాణ్, శివమల్లు తదితరులు పాల్గొన్నారు.

# మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో రాజాపేటలో భజన

*రాజాపేట (ప్రభాతవార్త):*
మర్కుకు శ్రీ భావానంద స్వామివారి ఆశ్రమం ఆధ్వర్యంలో శ్రావణమాసం సోమవారం రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ప్రత్యేక పూజలు జరిగాయి. గీతా జయంతి ఉత్సవాలు జరిపిన ఏకైక మందిరం, కోరిన కోర్కెలు తీర్చే అతి పురాతన మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శివరామకృష్ణ భజన మండలి వారిచే సోమవారం రాత్రి భజన శతకోటి హరే రామ నామ జప యజ్ఞం కార్యక్రమంలో భాగంగా సామూహిక నామస్మరణ ఉత్సాహంగా సాగింది. సామూహికంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా అదరాసుపల్లి శ్రీధర శర్మ సమక్షంలో భజన జరిగింది. గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో బల్ల దామోదర్, బుడమ సత్యనారాయణ, బిర్రు శ్రీను, నంగునూరు రాజు, నాల్ల శేఖర్, కునూరు భిక్షపతి, సాయికిరణ్, కూనూరు బిక్షపతి, సోమసాని చంద్రం, రేపాక భాగ్యలక్ష్మి, బిర్రు భాగ్యలక్ష్మి,



చామకూర అరుణ, అమృత, శ్రీవాణి మణెమ్మ, మెరుగు ఆనందం, భద్రయ్య, కౌశిక్, భూమిక, కనిష్క భోగ లత, ఎక్కల దేవి సోమరాజు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

*రాజాపేట (ప్రభాతవార్త):*
రాజాపేట మండల కేంద్రంలోని అతి పురాతన, మహిమాన్విత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం మఠంలో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా సాంప్రదాయ బద్ధంగా, శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ వంశపారంపర్య అర్చకులు మఠంల సత్యనారాయణ దాస్ మహంత్, మఠంల రామేశ్వర్ దాస్ మహంత్‌లు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పూలమాలలు పచ్చని తోరణాలు ప్రత్యేక విద్యుత్తు దీపాలతో అలంకరించారు. శ్రీ స్వామివారికి మొదట పంచామృత అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక ఊయలలో శ్రీ స్వామివారిని అధ్భుతంపజేసి పాటలు భజనలు మంత్రాలతో శ్రీ స్వామివారిని



కొలుస్తూ మహిళలు మంగళహారతులతో పూజలు నిర్వహించారు. శ్రీ కృష్ణాష్టమి వేడుకల విశిష్టతను ఆలయ అర్చక స్వాములు వివరించారు. స్వామివారికి ఇష్టమైన పదార్థాలను నైవేద్యంగా సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. భక్తులకు ఆశీర్వచనం చేసి దీవించారు. ప్రతి ఏటా ఆలయంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను స్మార్త సాంప్రదాయ ప్రకారం నిర్వహించడం పట్ల గ్రామ ప్రజల అభివృద్ధి కాంక్షిస్తున్న ఆలయ అర్చక స్వాములు సత్యనారాయణ దాస్ మహంత్, రామేశ్వర్ దాస్ మహంత్‌లకు పలువురు ప్రత్యేకంగా అభినందనలు తెలిపి సత్కరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాముకాటుకు గురైన మహిళా రైతుకు సేవలందించిన గౌటే ఫౌండేషన్

## -స్పందించిన ప్రభుత్వ విప్, బీర్ల ఫౌండేషన్ వాహనంలో ఆసుపత్రికి తరలింపు

*రాజాపేట (ప్రభాతవార్త):*
రాజాపేట మండల కేంద్రంలోని మహిళా రైతు బిళ్ళకుదురు నాగమ్మ సోమవారం పాముకాటుకు గురికాగా వెంటనే స్పందించిన గౌటె ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మణ్ సభ్యులు గ్రామస్తులతో కలిసి తన వాహనంలో ఆసుపత్రికి తరలించారు. వివరాల్లోకి వెళితే మహిళా రైతు బిల్లుకుదురు నాగమ్మ కోల్బాయి వద్ద వ్యవసాయ పొలంలో ముదురు తీసే సందర్భంలో పాముకాటుకు గురైంది. ఈ సమాచారం తెలుసుకున్న గౌటె ఫౌండేషన్ చైర్మన్ గౌటె లక్ష్మణ్, సభ్యులు, గ్రామస్తులు మేడిశెట్టి సురేందర్, సంగెమ్ మధు, సంగెమ్ వేణులతో కలిసి రాజాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రెఫర్ పై భువనగిరి ఆసుపత్రికి గౌటె లక్ష్మణ్ సొంత వాహనంలో తరలిస్తూ పరిస్థితిని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య బీర్ల ఫౌండేషన్ వాహనం పంపించారు. గౌటె లక్ష్మణ్ వాహనంలో నుండి బీర్ల ఫౌండేషన్ వాహనంలోకి పాముకాటుకు గురైన బిళ్ళ కుదురు నాగమ్మను తరలించి భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. పరిస్థితిని డాక్టర్లకు వివరించి దగ్గరనుండి వైద్య సేవలు అందేలా చూసారు. సకాలంలో ఆసుపత్రికి రావడంతో ప్రమాదం నుండి బయటపడినట్లు వైద్యులు తెలిపి, అవసరమైన పరీక్షలు వైద్య సేవలు అందించారు. ఐదు గంటలపాటు అబ్జర్వేషన్‌లో ఉండాలని వైద్యులు సూచించారు. గౌటె ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మణ్‌తో పాటు సేవలందించిన సురేందర్, మధు, వేణులను పలువురు అభినందించారు.



# అంగన్వాడి కేంద్రంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

*మేళ్లచెరువు ఆగష్టు 26 (ప్రభాతవార్త)*
మండల కేంద్రమైన మేళ్లచెరువులోగల 4వ అంగనా ్వడి కేంద్రంలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. బాల, బాలికలు రాధా కృష్ణులవేష ధారణలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఉల్లి ప్రియాంక, లక్ష్మమ్మ, బాల, బాలికలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దైవచింతలతోనే మానసిక ప్రశాంతత

*ఆలేరు ఆగష్టు 26 (ప్రభాతవార్త):*



దైవ చింతనలనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆలేరు కురుమ సంఘం అధ్యక్షులు బండ పర్వతాలు, సహాయ కార్యదర్శి పెరపు శ్రీశైలం అన్నారు. సోమవారం ఆలేరు మండల కేంద్రం కొలనుపాక గ్రామంలో మీ కురుమ మఠం ఆలయంలో సందర్శించారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కురుమ మఠం అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోతునూరి బలరాం, వీరమల్లు, ప్రధాన కార్యదర్శి జూకంటి రమేష్, కుళ్ళ నర్సింహులు, పెరపు సిద్దులు, పర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

*ఆలేరు ఆగష్టు 26 (ప్రభాతవార్త):*



ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న సంఘర్షణ సైకిల్ యాత్రకు సోమవారం ఆలేరుకు చేరుకోవడంతో ఆలేరు ఎస్ఎఫ్ఐ మాజీ డివిజన్ సెక్రెటరీ మంగ అరవింద్ సంఘీభావం తెలిపారు. అనంతరం ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాసుల నరేష్ తదితరులు పాల్గొన్నారు

# అంబరాన్నంటిన కృష్ణాష్టమి వేడుకలు

*గుండాల (ప్రభాతవార్త):*
మండల కేంద్రంలోని వివిధ గ్రామాల్లోని సోమవారం కృష్ణాష్టమి వేడుకలు అంబరాన్నింటాయి. శ్రీకృష్ణుని జన్మ వృత్తాంతాన్ని రాధా కృష్ణుని అవతారంగా చిన్నారులు వేషధారణలో కని పించారు. ఈ సందర్భంగా రాధా కృష్ణులు వేష ధారణలో చూపరులను ప్రత్యేకంగా ఆకట్టుకున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను గోపిక, కృష్ణులుగా అలంకరించి స్థానిక దేవాలయాల్లో



ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం దేవాలయాల వద్ద ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నా పెద్ద అనే తేడా లేకుండా అందరూ ఉట్టికొట్టేందుకు పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమార్కుల గుండెల్లో హైడ్రా హల్‌చల్

**మొదటి పేజీ తరువాయి**

ప్రకటించడం తెలిసిందే. కాగా హైడ్రా చేపట్టిన ఆశ్రమాల తొలగింపుపై తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి మంచి స్పందన రావడం స్వతంత్ర్య ప్రతిపత్తిగల హైడ్రా లాంటి తమ జిల్లాల్లో కూడా కావాలని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో డిమాండ్ పెరుగుతుండటం విశేషం. కాగా నాలుగు రోజులు ముచ్చటగా ప్రజలను దారిమళ్లించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి హైడ్రాతో హల్‌చల్ చేస్తున్నారని ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బిజెపిలు ఆరోపిస్తుండగా, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటి సీఎం బట్టివిక్రమార్క మంత్రులు మాత్రం నగరంలోని చెరువులను కాపడటమే లక్ష్యంగా వారు ఎంతటి వారైనా అధికార పార్టీ అయినా ప్రతిపక్ష పార్టీ అయిన వదిలే సమస్య లేదని ఎవ్వరికి తలొగ్గకుండా అక్రమ నిర్మాణాలను భూస్థాపితం చేయాలని, మరింత ముందుకు సాగాలని ఎంత పెద్దవారినైనా వదిలే ప్రసక్తి లేదని హైడ్రా సంస్థకు మరింత బలం చేకూరింది.

హైడ్రాకు చైర్మన్‌గా ఉన్న సీనియర్ ఐపిఎస్ ఏ.వి.రంగనాథ్, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గమని ఎవ్వరిని వదిలిపెట్టబోమని నగరంలో మాయమైన చెరువులను కాపాడటమే తమ లక్ష్యమని నాలాలపై అక్రమ నిర్మాణాలు సైతం కూల్చేస్తామని నగరంలో ప్రజల నుండి అనేక ఫిర్యాదులు అందుతున్నాయని వందలాదిగా వస్తున్న ఫిర్యాదులను పరిశీలిస్తున్నామని ఆక్రమణలు నిజమని తేలితే వదిలిపెట్టే సమస్య లేదని రంగనాథ్ ప్రకటించడంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.

ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ, రంగారెడ్డి, కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, ఖమ్మంలాంటి జిల్లాల్లో కూడా ప్రభుత్వ చెరువు శిఖం భూములు అసైన్డ్ భూములు అన్యాక్రాంతమైనాయని ఆయా జిల్లాల ప్రజలు హైడ్రాలాంటి సంస్థను తమ జిల్లాకు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

**-ఓరుగల్లును రక్షించండి... ప్రభుత్వాన్ని కోరుతున్న ప్రజలు...**

రాష్ట్ర రాజదాని హైదరాబాద్ తర్వాత అతి శరవేగంగా అభివృద్ధి చెందుతున్న జిల్లాల్లో ఓరుగల్లు ఉమ్మడి జిల్లా ఒకటి చారిత్రాత్మకమైన ఓరుగల్లు నగరంతో పాటు ఉమ్మడి జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో ఉన్న చెరువులు గత పాలకుల పరిపాలనలో అన్యాక్రాంతం అయ్యాయి. ముఖ్యంగా నగరంలోని వరంగల్, హన్మకొండ, కాజిపేటలను కలిపే ట్రైసిటి రోడ్డు మార్గంలో గల చారిత్రత్మక భద్రకాళి చెరువు శిఖం భూములను ఎల్ఎప్‌టి, బఫర్‌జోన్‌గా ప్రభుత్వం గుర్తించింది. అంతేగాకుండా హన్మకొండ చౌరస్తా సమీపాన గల పద్మాక్షమ్మ చెరువు గుట్ట భూములను సైతం బఫర్‌జోన్‌గా ప్రభుత్వం గుర్తించినప్పటికి అనేక కట్టడాలు, భూకబ్జాదారులు అక్రమంగా భూములను ఆక్రమించి అనేక అక్రమ నిర్మాణాలు చేపట్టారు.

ఆర్థిక, రాజకీయ అంగబలం గల కార్పొరేట్ లాంటి ప్రైవేటు సంస్థల యాజమాన్యాలు బఫర్‌జోన్‌లో ఉన్న, ఎల్ఎఫ్‌టి ఆధీనంలో చెరువు గుట్టభూములను ఆక్రమించి,పెద్ద పెద్ద భవనాలు నిర్మించి అందులో పద్మక్షమ్మ గుట్ట సమీపాన బఫర్‌జోన్ చెరువు శిఖం భూముల్లో కళాశాలలను పెద్ద, పెద్ద అపార్ట్‌మెంట్లను సైతం నిర్మించినప్పటికి వారిని పట్టించుకున్న నాథుడే కరువయ్యాడన్న విమర్శలు నగరంలో ఇప్పటికి వెలువెత్తుతున్నాయి.

కాజిపేట నుండి యూనివర్సిటికి పోయే వంద ఫీట్ల రోడ్డు సమీపంలో గల ఒడ్డెపల్లి చెరువు భూములను సైతం నాటి బిఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో భూకబ్జాదారులు పేట్రేగిపోయి నిర్మాణాలు చేపట్టారని హన్మకొండ నగర ప్రజలు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా ఉర్సు గుట్ట ప్రాంతంలోని రంగాయచెరువు,బట్టుపెల్లిలోని చెరువు, రెడ్డిపాలంలోని చెరువు, గుండ్లసింగారంలోని చెరువు, హసన్‌పర్తి మండలంలోని దేవన్నపేట, జయగిరి ప్రభుత్వ గుట్టభూములు, చెరువు శిఖాలను సైతం కబ్జాదారుల చేతుల్లో చెరువులు మాయమైనట్లు విమర్శలు ఉన్నాయి. ఓరుగల్లు నగరంలోని చెరువు భూములను గుట్ట స్థలాలను కాపాడాలంటే హైడ్రా రావాలని ఓరుగల్లు నగర ప్రజలు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు కలెక్టర్ చర్యలు

**గవర్నర్ పర్యటన సందర్భంగా పోలీసుల బందోబస్తుకు చర్యలు**

**విధుల్లో 800 మంది పోలీసులు**

**ములుగు, ఆగస్టు 26, ప్రభాతవార్త :**

రోడ్డు ప్రమాదాలను తగ్గించే దిశగా చేపట్టవలసిన చర్యలపై ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ములుగు జిల్లా ఎస్పీ డా. శబారీష్ వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్స్‌లో ప్రమాదాలు తగ్గించే దిగా చేపట్టాల్సిన చర్యలపై కీలక సూచనలు సంబంధిత అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ తరపున ఏఎస్పీ ఏటూరునాగారం శిం ఉపాధ్యాయ, ములుగు డీఎస్పీ ఎన్. రవీందర్‌లు పాల్గొన్నారు.

**గవర్నర్ రాక సందర్భంగా పోలీసుల బందోబస్తు...**

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రెండు రోజులు ములుగు జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్ పటిష్టమైన బందోబస్తు తీసుకునేందుకు చర్యలు చేపడుతున్నారు. బందోబస్తులో జిల్లాలో గల సివిల్, ఆర్మ్‌డ్ స్పెషల్ పార్టీ, బాంబు స్క్వాడ్, సిఆర్‌పిఎఫ్ పోలీస్ మొత్తంగా సుమారు 800 మంది పోలీసులతో భారీ బందోబస్తూ చేపడుతున్నారు.





## నేడు లక్నవరం సరస్సుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ రాక

**గోవిందరావుపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త :**

మంగళవారం నాడు విచ్చేయుచున్న లక్నవరం సరస్సు ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సందర్శించనున్నారు. మండలంలోని లక్నవరం సరస్సు ను తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క సందర్శించి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ లక్నవరం సరస్సు ను సందర్శించడానికి వస్తున్నారని వారి వసతుల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివవాకర్, జిల్లా అధికార యంత్రాంగం మరియు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బాణోత్ రవిచందర్, మండల అద్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి ఇన్సార్ ఖాన్, ఎండి. అహ్మద్ పాషా, పులుగుజ్జ వెంకన్న, పెండెం శ్రీకాంత్ మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ నాయకులు అందరూ పాల్గొన్నారు.



## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసిన ఎన్ఆర్ఐ దాతలు

**గార్ల, ఆగష్టు26 ప్రభాతవార్త:**

మండల పరిధి మర్రిగూడెం గ్రామ సమీపంలో కోరుకున్న భక్తులకు కొంగుబంగారంగా స్వయాన వెలసిన భూదేవి, శ్రీదేవి సమేత శ్రీవేట వెంకటేశ్వర స్వామి ఆలయంలో ద్వజస్థంభ పున:ప్రతిష్ట కార్యక్రమం విషయమై ఆలయపున: నిర్మాణం, ఆలయఅభివృద్ధికి తమవంతుగా ఆర్థికంగా సహకరిస్తున్న మండల పరిధి రాంపురం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ దాతలు పులిగోపాలరెడ్డి, ప్రమీలరెడ్డి దంపతులు సోమవారం తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు శ్రీవేట వెంకటేశ్వరస్వామి ఆలయంలో ద్వజస్థంభ పున:ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం నిర్వహించాల్సిన అత్యవసరం ఉందని ఆవిషయంలో పార్టిలకు అతీతంగా సహకరించాల్సి ఉండగా సహకారం కొరవడిందని విషయాలను వివరించారు. ఆలయ సంబందిత ఎండోమెంట్ అధజకారులు, ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య,లను ఫోన్‌లో సంభాషించినట్లు దాతలు తెలిపారు. ప్రస్తుతం అత్యవసరంగా ద్వజస్థంభం పున:ప్రతిష్ట చేసుకోవాలని, లోటుపాటులు ఉంటే తదుపరి చర్చించుకోవాలని, మహోత్తరమై దైవకార్యక్రమాన్ని వాయిదా వేయకుండా ప్రతి ఒక్కరు భాగస్వాములై సమిష్టగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించినట్లు వారు తెలిపారు. మంత్రిని కలిఇసిన వారిలో కాంగ్రెస్‌నాయకులు పుల్లూరు వెంకటరెడ్డి, గుండా వెంకటరెడ్డి, జర్పుల భీముడు, బాణోత్ అర్జునా, తదితరులు వారి వెంట ఉన్నారు.




విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

జయశంకర్ భూపాలపల్లి : పలిమెల,మహదేవ్‌పుర్, గోరికొత్తపల్లి
జనగామ : స్టేషన్‌ఘన్‌పూర్, జాఫర్‌ఘడ్, కొడకండ్ల
ములుగు : ములుగు టౌన్, ములుగు రూరల్,వెంకటాపుర్
మహబూబాబాద్ : దోర్నకల్, మహబూబాబాద్ టౌన్, మహబూబాబాద్ క్రైం, పెద్ద వంగర, తొర్రూరు రూరల్

వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364